RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, సెప్టెంబరు 14, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 132 | పేజీలు: 8 | వెల : రూ.1



వారి గళాన్ని వినిపిస్తున్నాం..



ఇండోనేషియాలో ఘోర నౌకా ప్రమాదం..

## 130 మంది గల్లంతు

- జావా సముద్రంలో మునిగిన ఇండోనేషియా ప్యాసింజర్ నౌక
- ప్రమాదంలో 130 మంది గల్లంతు, 6గురు మృతి
- 107 మందిని సురక్షితంగా కాపాడిన సహాయక బృందాలు
- భారీ అలల కారణంగానే నౌక బోల్తా పడిందని వెల్లడి
- గల్లంతైన వారి బంధువుల ఆందోళనతో పోర్టు వద్ద ఉద్రిక్తత

2లో



వినాయక చవితి సందర్భంగా సోమవారం కార్యాలయానికి సెలవు. కావున మంగళవారం సంచిక వెలువడదు. పున:దర్శనం బుధవారం



## భారత్ అధ్యక్షతన బ్రిక్స్ సదస్సు విజయవంతం..

ఢిల్లీలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సులో కీలక ఉమ్మడి ప్రకటన వెల్లడి

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సంయమనం పాటించాలని దేశాలకు పిలుపు
- ప్రధాని మోదీ దౌత్య చొరవతో భిన్నాభిప్రాయాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం
- బ్రిక్స్ కూటమికి 20 ఏళ్ల భవిష్యత్ విజన్ అవసరమన్న ప్రధాని మోదీ
- సదస్సును మారుతున్న ప్రపంచ క్రమానికి సంకేతంగా విశ్లేషించిన యూఎస్ మీడియాద

భారత్ అధ్యక్షతన న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో సభ్య దేశాల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి, ఒక బలమైన ఉమ్మడి ప్రకటనపై ఏకాభిప్రాయం సాధించడంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక దౌత్య విజయం సాధించారు. భారత్ చొరవతో రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సు విజయవంతంగా ముగిసింది. సదస్సులో 10 పూర్తిస్థాయి సభ్య దేశాలతో పాటు సౌదీ అరేబియా కూడా పాల్గొంది. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా సంయుక్త తీర్మానాన్ని ఆమోదించాయి.

- మిగతా 2వ పేజీలో

### వారి గళాన్ని వినిపిస్తున్నాం..

- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ
- అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పరస్పర పూరకాలని స్పష్టం చేసిన ప్రధాని
- భిన్నత్వమే తమ బలమని, సహకారమే స్ఫూర్తి అని వ్యాఖ్య
- స్మార్ట్ గ్రిడ్లు, వ్యవసాయ రంగాల్లో కీలక కేంద్రాల ఏర్పాటును ప్రకటించిన మోదీ

2లో

తెలంగాణ ధనిక రాష్ట్రం..

## అది రోశయ్య చలవే

- తెలంగాణ మిగులు బడ్జెట్‌కు రోశయ్య ముందుచూపే కారణమన్న రేవంత్ రెడ్డి
- రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి
- తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం
- హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహ ఏర్పాటును సమర్థించిన రేవంత్
- ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వ సాయం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిందంటే, ఆ ఘనత పూర్తిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోశయ్య ముందుచూపు వల్లే 2014 జూన్ 2న తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడిందని స్పష్టం చేశారు.దఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెన్నారెడ్డి, విజయభాస్కర రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి వంటి ముఖ్యమంత్రులు రాష్ట్ర ఖజానా బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించారని తెలిపారు. రోశయ్య అత్యధిక కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, 16 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. తాను శాసనమండలిలో దూకుడుగా మాట్లాడినప్పుడు, రోశయ్య తనను పక్కకు పిలిచి కోపాన్ని తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలకు

- మిగతా 2వ పేజీలో

కూటమి ప్రభుత్వంపై

## జగన్ మరోసారి ఫైర్

- 65 మార్కుల నుంచి 77 మార్కులకు మారిన వైనంపై సందేహాలు
- అర్హత లేని టెట్ పేపర్‌తో ఉద్యోగం ఇచ్చారని విమర్శ
- ఈ స్కాంపై చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని డిమాండ్



టీడీపీ ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియలో భారీ స్కాం జరిగిందంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా మరోసారి ధ్వజమెత్తారు. ఓ అభ్యర్థి విషయంలో జరిగింది సరైన, పారదర్శక విధానమేనా

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణలో దంచికొడుతున్న వానలు..

- తెలంగాణపై అల్పపీడన ప్రభావం.. రెండ్రోజులు వర్షాలే
- ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- గత 24 గంటల్లో పలుచోట్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదు
- ప్రాజెక్టులకు పెరుగుతున్న వరద నీరు.. అప్రమత్తమైన అధికారులు

2లో

## పిడుగుపాటుతో నలుగురు మృతి.. సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

- పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు మృతి
- మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- ఉరుముల శబ్దానికి ఇద్దరు, పిడుగుపాటుకు మరో ఇద్దరు మృతి
- పండుగపూట విషాదం జరగడంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆవేదన



పల్నాడు జిల్లాలో పిడుగుపాటుకు గురై నలుగురు వ్యక్తులు మరణించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పండుగపూట నాలుగు కుటుంబాల్లో తీరని విషాదం నెలకొనడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హైటెక్ భద్రత..

- తొలిసారిగా సరికొత్త టెక్నాలజీల వినియోగం
- శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు
- కమ్యూనికేషన్ కోసం తొలిసారిగా జియో నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీ
- గ్యాలరీల్లో రద్దీని అంచనా వేసేందుకు 200 ఏఐ ఆధారిత కెమెరాలు
- 5,300 మంది సిబ్బంది, 3 వేల కెమెరాలతో నిరంతర నిఘా
- తోపులాటల నివారణకు దిశల వారీగా ప్రత్యేక ఎగ్జిట్ ప్లాన్ అమలు



తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు టీటీడీ ఈసారి భద్రత విషయంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని సమర్థంగా

- మిగతా 2వ పేజీలో



2లో

### మంత్రి పదవి పోయిందన్న బాధ లేదు..

- తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నానన్న ప్రచారాన్ని కొట్టిపారేసిన కొండా సురేఖ
- మంత్రి పదవి పోయినందుకు బాధ లేదు, కానీ కారణం చెప్పకపోవడమే ఆవేదన కలిగించింది
- భవిష్యత్తులోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని స్పష్టం చేసిన కొండా దంపతులు
- స్థానిక నేతలపై పరోక్షంగా విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి
- త్వరలో తన భర్త కొండా మురళికి పదవి వస్తుందన్న సంకేతాలు ఉన్నాయని వెల్లడి

### ఏపీ టెట్-2026 జూన్ ఫలితాలు విడుదల

- ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల్లో 51%, సాధారణ అభ్యర్థుల్లో 47 శాతం మంది ఉత్తీర్ణత
- అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్ నంబర్ ద్వారా ఫలితాలను తెలుసుకునే అవకాశం
- ఉత్తీర్ణులైన వారికి శుభాకాంక్షలు, అర్హత సాధించని వారికి ధైర్యం చెప్పిన లోకేశ్

వాయిస్ ఆఫ్ ప్రజలు

సోమవారం, సెప్టెంబరు 14, 2026

# కూటమి ప్రభుత్వంపై జగన్ మరోసారి ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

డీఎస్సీ పోస్టింగ్‌లో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ అధినేత జగన్ ఆరోపణలు అని ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. జగన్ తన పోస్టులో పేర్కొన్న వివరాల ప్రకారం, ఒక అభ్యర్థికి 65 టెట్ మార్కులతో, ఏడు దశల వెరిఫికేషన్ తర్వాత ఉద్యోగం కేటాయించారు. అయితే, ఆ తర్వాత అదే అభ్యర్థి అనర్హుడని డీఈవో నిర్ధారించారని తెలిపారు. అలాంటప్పుడు ఆ ఏడు దశల వెరిఫికేషన్‌లో ఏం జరిగిందని ప్రశ్నించారు. తనకు ఉద్యోగం ఎలా వచ్చిందో తెలియదని అభ్యర్థే చెప్పిన విషయాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. విమర్శలు వెల్లువెత్తిన తర్వాత, ఆ అభ్యర్థికి 2018 టెట్‌లో 77 మార్కులు వచ్చాయని అధికారులు చెప్పడంపై జగన్ సందేహాలు లేవనెత్తారు. ఆ మార్కులు ముందే ఉంటే, డీఈవో ఎందుకు అనర్హుడని ప్రకటించారని ప్రశ్నించారు. అంతేకాకుండా, ఆ 77 మార్కులు ఎస్‌జీటీ పోస్టుకు అవసరమైన పేపర్-I-Aకు బదులుగా, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పేపర్-I-A లో వచ్చాయని, అయినా ఎలా అర్హత కల్పించారని నిలదీశారు. 2018 టెట్ స్కోర్‌తోనే ఉద్యోగానికి అర్హత ఉంటే, ఆ అభ్యర్థి 2025లో మళ్లీ టెట్ ఎందుకు రాశారని జగన్ ప్రశ్నించారు. ఇన్ని మలుపుల తర్వాత ఈ నియామక ప్రక్రియను పారదర్శకంగా జరిగిందని చెప్పగలరా? అని అన్నారు. ఇది డీఎస్సీ స్కామ్‌ను ప్రోత్సహించడం కాదా? అని ప్రశ్నిస్తూ, దీనికి చంద్రబాబు నైతిక బాధ్యత వహించాలని జగన్ డిమాండ్ చేశారు.

## ఇండోనేషియాలో ఘోర నౌకా ప్రమాదం.. 130 మంది గల్లంతు

ఇండోనేషియాలో ఘోర నౌకా ప్రమాదం జరిగింది. 213 మంది ప్రయాణికులు, 30 మంది సిబ్బందితో కలిపి మొత్తం 243 మందితో ప్రయాణిస్తున్న 'వర్గో ట్రాన్స్‌పోర్ట్ 8' అనే నౌక జావా సముద్రంలో మునిగిపోయింది. ఈ పెను విషాదంలో ఇప్పటివరకు 107 మందిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడగా, ఆరుగురి మృతదేహాలను వెలికితీశాయి. మరో 130 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు. వారి కోసం సముద్రంలో గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే, తూర్పు జావాలోని సురబయ నుంచి శనివారం బయలుదేరిన ఈ నౌక, దక్షిణ కాలిమంటన్‌లోని బంజర్‌మాసిన్‌కు వెళుతోంది. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో కెప్టెన్ నుంచి అధికారులకు చివరి సందేశం అందింది. సముద్రంలో దాదాపు 3 మీటర్ల ఎత్తున అలలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయని, దీంతో నౌక ఒకవైపునకు ఒరిగిపోతోందని ఆయన తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికే నౌకతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. బంజర్‌మాసిన్ రేవుకు సుమారు 148 కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న వెంటనే సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. నౌకాదళానికి చెందిన నౌకతో సహా నాలుగు నౌకలు, ఒక హెలికాప్టర్, సమీపంలోని టగ్‌బోట్ల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. కాపాడిన వారిని సమీపంలోని తూర్పు జావా పోర్టుకు తరలిస్తున్నారు. మరోవైపు, బంజర్‌మాసిన్‌లోని త్రిశక్తి పోర్టు వద్ద గల్లంతైన వారి బంధువులు వందలాదిగా గుమిగూడారు. ప్రయాణికుల జాబితాలను చూస్తూ తమ వారి క్షేమ సమాచారం కోసం తీవ్ర ఆవేదనతో ఎదురుచూస్తున్నారు. వేలాది ద్వీపాలతో కూడిన ఇండోనేషియాలో రవాణాకు ఫెర్రీలపైనే ఎక్కువగా ఆధారపడతారు. అయితే, భద్రతా లోపాల కారణంగా ఇక్కడ తరచూ ఇలాంటి సముద్ర ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది.

## ఏపీ టెట్-2026 జూన్ ఫలితాలు విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు శుభవార్త. ఏపీ టెట్-2026 జూన్ కు సంబంధించిన ఫలితాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం విడుదల చేశారు. ఈ పరీక్షలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు 51 శాతం ఉత్తీర్ణత సాధించగా, సాధారణ అభ్యర్థులు 47 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ.. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులందరికీ, ముఖ్యంగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు తమ అకడమిక్ నైపుణ్యాన్ని, నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు. మీ కృషి, అంకితభావం ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని ఆయన ప్రశంసించారు. అదే సమయంలో, ఈసారి అర్హత సాధించలేకపోయిన అభ్యర్థులు నిరాశ చెందవద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "విజయం అనేది ఒక గమ్యం కాదు, అదొక ప్రయాణం. కాబట్టి పట్టుదలతో ప్రయత్నిస్తూనే ఉండండి" అని వారికి ధైర్యం చెప్పారు. లక్ష్యసాధన కోసం కృషి కొనసాగించాలని సూచించారు. టెట్ ఫలితాలను అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ఖఆ్ఛ్.ఞఛ్ఛి.అఞ ద్వారా తెలుసుకోవచ్చు. దీంతో పాటు, అభ్యర్థుల సౌలభ్యం కోసం 9552300009 అనే వాట్సాప్ నంబర్ ద్వారా కూడా ఫలితాలను పొందే సదుపాయాన్ని కల్పించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసి ఫలితాలను సులభంగా చూసుకోవచ్చు. ఉపాధ్యాయ నియామకాలకు టెట్ అర్హత తప్పనిసరి కావడంతో ఈ ఫలితాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది.

## తెలంగాణ ధనిక రాష్ట్రం.. అది రోశయ్య చలవే

చేరుకుంటావని సలహా ఇచ్చారని వెల్లడించారు. రోశయ్య ఎప్పుడూ కఠినంగా విమర్శించలేదని, తన చతురత, వాగ్ధాటితోనే పదునైన వ్యాఖ్యలు చేసేవారని అన్నారు. హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం ఏర్పాటును కొందరు విమర్శించారని, కానీ నాలుగు దశాబ్దాల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి, కష్టసుఖాల్లో ఇక్కడే ఉంటానని చెప్పిన ఆయన మాటకు గౌరవమిచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్యవైశ్యులు సౌమ్యులని, ఆత్మగౌరవం, ముందుచూపు, విజ్ఞత వారి డీఎన్ఏలోనే ఉన్నాయని సీఎం ప్రశంసించారు. ఎంతోమంది పేదరికంలో ఉన్నా, ఆత్మగౌరవానికి విలువిచ్చి తమను పేదవారిగా చెప్పుకోవడానికి ఇష్టపడరని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆర్యవైశ్య వర్గానికి చెందినవారేనని గుర్తుచేశారు. ఆర్యవైశ్యులకు దక్కాల్సినంత గుర్తింపు రాలేదని పేర్కొన్న సీఎం, ఈ ఆత్మగౌరవ భవనం పేద ఆర్యవైశ్యుల అవసరాలు తీర్చాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హైటెక్ భద్రత..

(మొదటి పేజీ తరువాయి)



నియంత్రించడం, అత్యవసర సమయాల్లో కమ్యూనికేషన్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడటం లక్ష్యంగా అధునాతన టెక్నాలజీలను ప్రవేశపెడుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలు, నెట్‌వర్క్ స్లైసింగ్ వంటి టెక్నాలజీలతో భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తోంది.

**తొలిసారిగా నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీ**

గరుడ సేవ వంటి ప్రధాన ఘట్టాల సమయంలో మాడ వీధులకు సుమారు 3.5 లక్షల మంది భక్తులు వస్తారని టీటీడీ అంచనా వేస్తోంది. ఇంత భారీ రద్దీ ఉన్నప్పుడు సాధారణ మొబైల్ నెట్‌వర్క్‌లు పనిచేయకపోవడం, వాకీటాకీల ఫ్రీక్వెన్సీలు ఓవర్‌ల్యాప్ కావడం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీనిని అధిగమించేందుకు జియోతో కలిసి ప్రయోగాత్మకంగా 'నెట్‌వర్క్ విదిన్ ది నెట్‌వర్క్' పేరుతో నెట్‌వర్క్ స్లైసింగ్ టెక్నాలజీని అమలు చేస్తోంది. దీని కింద 30 అధునాతన కమ్యూనికేషన్ పరికరాలను ఏర్పాటు చేశారు. సాధారణ సిగ్నల్స్ జామ్ అయినా, ఈ పరికరాలు కమాండ్ కంట్రోల్ రూమ్‌తో అనుసంధానమై పనిచేస్తాయి. 11 కీలక సబ్-కంట్రోల్ పాయింట్ల వద్ద ఉన్నతాధికారులకు వీటిని అందించనున్నారు.

**రద్దీని అంచనా వేయనున్న ఏఐ కెమెరాలు**

గ్యాలరీల్లో భక్తుల రద్దీని కచ్చితంగా అంచనా వేసేందుకు ఈసారి తొలిసారిగా ఏఐ, సాఫ్ట్‌వేర్ ఆధారిత హెడ్ కౌంటింగ్ కెమెరాలను వినియోగిస్తున్నారు. ఇందుకోసం దాదాపు 200 కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్యాలరీలను గ్రిడ్లుగా విభజించి, ప్రతి గ్రిడ్‌లో ఉన్న భక్తుల సంఖ్యను ఈ కెమెరాలు రియల్ టైంలో లెక్కిస్తాయి. ఏదైనా గ్యాలరీ సామర్థ్యానికి మించి నిండిపోతే, వెంటనే అప్రమత్తమై భక్తులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించేందుకు ఇది దోహదపడుతుంది.

**తోపులాటల నివారణకు కొత్త ఎగ్జిట్ ప్లాన్**

గ్యాలరీల నుంచి భక్తులు ఒకేసారి బయటకు వచ్చే సమయంలో తోపులాటలు జరగకుండా ఈసారి దిశల వారీగా కొత్త ఎగ్జిట్ ప్లాన్‌ను అమలు చేస్తున్నారు. ఏ మాడ వీధిలో ఉన్న భక్తులు అదే దిశలో బయటకు వెళ్లేలా మార్గాలను నిర్దేశించారు. దక్షిణ మాడ వీధిలోని భక్తుల కోసం ఎస్-3 గేట్ వద్ద ప్రత్యేక ర్యాంప్ ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి వారు నేరుగా ఆర్టీసీ బస్సుల్లో తిరుపతి లేదా తిరుమల బస్టాండ్‌కు చేరుకోవచ్చు. మొత్తం మీద సుమారు 3,000 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. అలిపిరి టోల్‌గేట్, నడక మార్గాల వద్ద ఫేషియల్ రికగ్నిషన్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను అమర్చారు. విజిలెన్స్, పోలీసు సిబ్బంది కలిపి 5,300 మందితో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నారు. తిరుమలలో 4,600 వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉండటంతో ఆ పరిమితి దాటితే తిరుపతిలోని ఏడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలకు వాహనాలను మళ్లిస్తారు.

## వారి గళాన్ని వినిపిస్తున్నాం..

బ్రిక్స్ కూటమిలో గ్లోబల్ సౌత్ దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్నామని, అందుకే ఆ దేశాలకు ఈ కూటమిపై విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భిన్నత్వం, సహకారమే బ్రిక్స్ బలానికి మూలమని ఆయన ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. ఈ కూటమిలో గ్లోబల్ సౌత్ దేశాల ఆందోళనలు, అనుభవాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నందునే వాటి నమ్మకాన్ని చూరగొన్నామని తెలిపారు. "నా వ్యక్తిగత అనుభవం నుంచి చెబుతున్నాను, బ్రిక్స్ పట్ల గ్లోబల్ సౌత్ దేశాల విశ్వాసం పెరిగింది. ఎందుకంటే వారి గొంతు ఇక్కడ వినిపిస్తుంది, వారి ఆశలను గౌరవిస్తాం. పరిష్కారాలను కేవలం వారి కోసం మాత్రమే కాకుండా, వారితో కలిసి రూపొందిస్తాం. మా భిన్నత్వం, సహకారమే బ్రిక్స్ అసలైన బలం" అని ప్రధాని మోదీ వివరించారు. ఈ వేదికపై వివిధ దేశాల మధ్య సహకారం ప్రపంచ పురోగతికి, మానవాళి శ్రేయస్సుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ప్రాముఖ్యతను ప్రధాని నొక్కిచెప్పారు. "భారతీయ నాగరికతలో ప్రకృతికి తల్లి స్థానం ఇచ్చాం. శతాబ్దాలుగా, అభివృద్ధి, పర్యావరణం అనేవి ఒకదానికొకటి ప్రత్యామ్నాయాలు కాదని, అవి పరస్పర పూరకాలు అనే బలమైన నమ్మకం మాది" అని మోదీ అన్నారు. భవిష్యత్ తరాల పట్ల తమ బాధ్యతను గుర్తిస్తూ మానవాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను పాటించడంపై బ్రిక్స్ దృష్టి సారించిందని తెలిపారు. బ్రిక్స్ ఫ్రేమ్‌వర్క్‌లో చేపట్టిన పలు కార్యక్రమాలను ప్రధాని ప్రస్తావించారు. "స్వచ్ఛ ఇంధన వ్యవస్థలను మరింత విశ్వసనీయంగా, సమర్థవంతంగా, అందుబాటులోకి తెచ్చేందుకు స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన నిల్వల కోసం 'బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేశాం" అని వెల్లడించారు. అదేవిధంగా, వ్యవసాయం, వాతావరణ మార్పుల అనుసరణ, పర్యావరణ సుస్థిరత వంటి రంగాల్లో సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రంతో అనుసంధానించడం ఎంతో ముఖ్యమని అన్నారు. "వ్యవసాయ పర్యావరణం, పునరుత్పాదక వ్యవసాయం కోసం ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్.. సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానంతో కలుపుతాయి" అని పేర్కొన్నారు. "మనమంతా విభిన్న వాస్తవికతలతో ముడిపడి ఉండవచ్చు, కానీ సహకారంతో కలిసికట్టుగా ఎదుగుతాం, మానవాళి కోసం వికసిస్తాం. మన భిన్నత్వమే మన గుర్తింపుగా, మన సహకారమే మన స్ఫూర్తిగా నిలవాలి.



## భారత్ అధ్యక్షతన బ్రిక్స్ సదస్సు విజయవంతం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ తీర్మానంలో ఏ దేశం పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ, అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, పరిస్థితిని మరింత దిగజార్చే చర్యలకు పాల్పడవద్దని పిలుపునిచ్చాయి. పౌర మౌలిక సదుపాయాలు, అణు కేంద్రాలపై ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడుల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసినట్లు 'జపాన్ టైమ్స్' తన కథనంలో హైలైట్ చేసింది. ప్రపంచ వాణిజ్యం, సరఫరా గొలుసులు, ఇంధన ప్రవాహానికి అంతరాయం కలగకుండా చూసేందుకు సమష్టి కృషి అవసరమని ఈ ప్రకటన నొక్కి చెప్పిందని 'అల్ జజీరా' పేర్కొంది. సదస్సు ప్రారంభోపన్యాసంలో ప్రధాని మోదీ, బ్రిక్స్ కూటమికి రాబోయే 20 ఏళ్లకు సంబంధించి ఒక ప్రతిష్ఠాత్మక విజన్‌తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తీసుకున్న నిర్ణయాల అమలుకు పటిష్ఠమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు రష్యా ప్రభుత్వ వార్తా సంస్థ టాస్ నివేదించింది. "గత రెండు దశాబ్దాల్లో బ్రిక్స్ ప్రపంచ వేదికపై తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరచుకుంది. మనం పరస్పరం ఒకరి అభిప్రాయాలను ఒకరం గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాం. ఎవరితోనూ ఘర్షణ ద్వారా కాకుండా, అందరినీ కలుపుకొని అభివృద్ధిని కోరుకుంటున్నాం" అని మోదీ అన్నారు. మరోవైపు, బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ కూడా ఈ సదస్సులో కీలక పాత్ర పోషించింది. వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక, సాంకేతికత, అభివృద్ధి సవాళ్లపై వ్యాపార ప్రముఖులు, మంత్రులు, దేశాధినేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు యురేషియా రివ్యూ నివేదించింది. బ్రిక్స్ దేశాల మధ్య అంతర్గత వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ), ప్రజారోగ్య సహకారం వంటి అంశాలపై ఈ ఫోరమ్ సిఫార్సులు సదస్సు ప్రకటనలో ప్రతిబింబిస్తాయి. ప్రముఖ అమెరికన్ వార్తాపత్రికలు సైతం ఈ సదస్సును మారుతున్న ప్రపంచ క్రమానికి ఒక సూచికగా అభివర్ణించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల తరఫున ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లలో ఎవరి గొంతు బలంగా వినిపిస్తుందనేది ఈ సదస్సులో ప్రధానాంశమని 'న్యూయార్క్ టైమ్స్' పేర్కొంది. అమెరికాతో భారత్, చైనాల సంబంధాలలో ఉన్న అనిశ్చితి, ఈ రెండు ఆసియా పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించుకోవడానికి అవకాశం కల్పించిందని 'వాల్ స్ట్రీట్ జర్నల్' విశ్లేషించింది.

## మంత్రి పదవి పోయిందన్న బాధ లేదు..

తాను కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లుగా కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారానికి మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే కొండా సురేఖ ఫుల్ స్టాప్ పెట్టారు. ఆ వార్తలన్నీ నిరాధారమైనవని, కేవలం కల్పిత కథనాలని ఆమె కొట్టిపారేశారు. తన భర్త కొండా మురళితో కలిసి ఆదివారం వరంగల్‌లో పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్‌ను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. "మేము కాంగ్రెస్‌లోనే పుట్టాం, కాంగ్రెస్‌లోనే పెరిగాం. మాకు వేరే పార్టీలోకి వెళ్లాలనే ఆలోచన లేదు" అని కొండా సురేఖ తేల్చిచెప్పారు. గతంలో కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌లోకి వెళ్లాల్సి వచ్చిందని అన్నారు. తమను ఎవరూ బయటకు పంపలేదని గుర్తుచేశారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీ చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంత్రివర్గం నుంచి తనను తొలగించడంపై మాట్లాడుతూ.. పదవి పోయినందుకు వ్యక్తిగతంగా ఎలాంటి బాధ లేదని, కానీ ఎందుకు తొలగించారో కారణం చెప్పకపోవడం ఆవేదన కలిగించిందని అన్నారు.

## పిడుగుపాటుతో నలుగురు మృతి.. సీఎం చంద్రబాబు తీవ్ర విచారం

కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారిని ఆదుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఈ ప్రకృతి బీభత్సంలో పిడుగులు పడి వేర్వేరు గ్రామాలకు చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన తంవనేని నాగమ్మ (63) ఇంటి సమీపంలోని కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. ఆ తీవ్రమైన శబ్దానికి భయపడి గుండెపోటుకు గురైన ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. అదేవిధంగా, కాకాని శివారు లక్ష్మీపురం గ్రామానికి చెందిన మేకల వెంకాయమ్మ (60) కూడా తన ఇంటి వద్ద పిడుగు పడిన భారీ శబ్దానికి గుండె ఆగి మరణించారు.

## తెలంగాణలో దంచికొడుతున్న వానలు..

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రెండ్రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం కూడా ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌తో పాటు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది. ఈ వర్షాల కారణంగా ఉత్తర తెలంగాణలోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలోని వట్టివాగు, కుమరం భీం ప్రాజెక్టుల్లోకి 2,172 క్యూసెక్కుల వరద వస్తుండగా, అధికారులు 1,378 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
VOICE OF PRAJALU
ప్రజల గొంతుక - నిజం కోసం..



# పటాన్ చెరు పట్టణ ఐబీ హాల్లో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మీడియా సమావేశం



పటాన్ చెరు (వాయిస్ టుడే) : సెప్టెంబర్ 17 ను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినంగ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ.. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్, కాశీం రాజ్వీ ఆగడాలను ఆకృత్యాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయని అందులో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, భూమి శిస్తు కట్టడం కోసం ఆడపిల్లలపై ఆచారాలు అత్యాచారాలు చేసే ఉస్మాన్ అలీ ఖాన్ పై ఉద్యమాలు జరగాయని గుర్తు చేశారు. కొమరం భీమ్ నుండి మొదలు చాకలి ఐలమ్మ , సోయాబుల్లా ఖాన్ వరకు ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఎంతోమంది చావులకు కారణమైన నవాబును కట్టడి చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సాయుధ బలగాలు గడీలను చుట్టుముట్టి మట్టి కరిపించారన్నారు. దాంతో సెప్టెంబర్ 17న మన ప్రాంతం విముక్తి అయిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి టిఆర్ఎస్ విమోచన దినం చేస్తామని మాట తప్పిందని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే కోవలో నడుస్తుందని, చరిత్ర తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను విమోచన దినంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని తెలంగాణలో నిర్మిస్తామని ప్రతి సంవత్సరం విమోచన దినం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పోతగాని గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

నాచారం (వాయిస్ టుడే): వినాయక చవితిని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఆదివారం పంపిణీ చేశారు. హెచ్ఎంటీ నగర్, రాఘవేంద్రనగర్, అన్నపూర్ణకాలనీ, ఇందిరానగర్ కాలనీల్లో నిర్వహించిన కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా గోపాల్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పోతగాని విజయలక్ష్మి, కర్నాటి యోగేశ్వర్‌రెడ్డి, గంధమల్ల గోపి, గడ్డం రాజిరెడ్డి, పెంటమ్ రమేష్, సురేందర్ స్వామి, వేణుగోపాల్‌రెడ్డి, చారీ, మంజులవాణి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుడినే పూజిద్దాం

### పర్యావరణ పరిరక్షణకు కల్లూరు నివృతి, మహోన్నత్ పిలుపు



నాచారం (వాయిస్ టుడే): వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ కల్లూరు నివృతి, మహోన్నత్ ఆకులు, కూరగాయలు, సహజ పదార్థాలతో వినాయకుడి రూపాన్ని రూపొందించి ప్రదర్శించారు. పీఓపీ, రసాయన రంగులతో తయారయ్యే విగ్రహాల వల్ల జల కాలుష్యం ఏర్పడి జలచరాలు, పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ప్రతి ఇంట్లో మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించాలని, అనంతరం సహజ పద్ధతిలో నిమజ్జనం చేయాలని కోరారు. పర్యావరణహితమైన మట్టి వినాయకుడినే ప్రతిష్ఠించి ప్రకృతిని కాపాడాలని పిలుపునిచ్చారు.



## బండ కార్తీక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు పంపిణి

నాచారం (వాయిస్ టుడే):తార్నాక లక్ష్మిగణపతి దేవాలయం లో గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ తెలంగాణ స్టేట్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ బండ కార్తీక చంద్రారెడ్డి మట్టి వినాయక విగ్రహాలు పంపిణి ఉచితంగా భక్తులకు అందచేశారు ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్ ఉచిత మట్టి వినాయకుడి విగ్రహాన్ని తీసుకున్నారు. పర్యావరణ సమ తుల్యాతాను మట్టి వినాయకులను పెట్టి కాపాడాలని కోరారు.

## విద్యార్థులు నిరుద్యోగుల కోసం ఆర్ కృష్ణ అన్న పోరాటం అభినందనీయం

**విద్యానగర్‌లోని ఆర్ కృష్ణయ్య నివాసంలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు రాష్ట్రాల ఓబిసి యువ నాయకులు సాయిబాబా**



హైదరాబాద్ : సెప్టెంబర్ 13;(వాయిస్ టూ డే): గత 50 సంవత్సరాలుగా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్. కృష్ణన్న నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో తెలుగు రాష్ట్రాల ఓబిసి యువ నాయకులు సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సాయిబాబా పాల్గొని అభిమానులకు బీసీ నాయకులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ, "విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న ఆర్. కృష్ణన్న సేవలు స్ఫూర్తిదాయకం. 2014--18లో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఎంపీగా ప్రజలకు సేవలందిస్తూ బీసీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



## శ్రీ అయి మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే): సుభాష్ నగర్ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ అయి మాత 611వ దినోత్సవ వేడుకల్లో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అయి మాతాజీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, శ్రీ అయి మాతాజీ ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. శ్రీ అయి మాత 611వ దినోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న శిరివి సమాజ్, జీడిమెట్ల నిర్వాహకులను ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.



## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్13 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో వివిధ ప్రాంతాలకు చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..

## ఎం.పీ.ఆర్.కృష్ణన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ సత్తూరి ఆంజనేయులు గౌడ్



హైదరాబాద్ : సెప్టెంబర్ 13;( వాయిస్ టూ డే): గత 50 సంవత్సరాలుగా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్. కృష్ణన్నను తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ సత్తూరి ఆంజనేయులు గౌడ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ కృష్ణన్నను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, "విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న ఆర్. కృష్ణన్న సేవలు స్ఫూర్తిదాయకం. 2014--18లో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఎంపీగా ప్రజలకు సేవలందిస్తూ బీసీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



## బీఆర్ఎస్ నేతలు రాజకీయ డ్రామాలు మానుకోవాలి: కల్వ సుజాత

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే ): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాత మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత నియమితులయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు ఈ సందర్భంగా కల్వ సుజాత మాట్లాడుతూ... బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తులు శాసనసభ స్పీకర్, ఆయన తల్లి, కులంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సరికాదన్నారు. బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ కార్యక్రమాలను అడ్డుకుంటూ ప్రజా సమస్యలపై చర్చకు ఆటంకం కలిగిస్తున్నారని విమర్శించారు.అసెంబ్లీలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికీ బయట మాక్ అసెంబ్లీ నిర్వహించడం కేవలం రాజకీయ డ్రామాగా ఆమె అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్మాణాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రతిపక్షం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.22ఏ భూముల అంశంపై ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్ నేతలు కావాలనే ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని కల్వ సుజాత అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కు సక్రమంగా ఉండేలా పార్టీ శ్రేణులు ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగురవేస్తుందని కల్వ సుజాత ధీమా వ్యక్తం చేశారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తనను నియమించిన పార్టీ అధిష్ఠానానికి, జిల్లా కాంగ్రెస్ కమిటీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో, డీసీసీ కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు,మహిళా జిల్లా అధ్యక్షురాలు, మహిళా డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## నూతన మంచినీటి బోరును ప్రారంభించిన దుండిగల్ పురపాలక తొలి చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ డివిజన్ కొరివి బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోరును దుండిగల్ పురపాలక తొలి చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ మాజీ ప్రజాప్రతినిధులు, బస్తీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా బస్తిలో పర్యటించి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముదిరాజ్ భవన్‌లో బస్తీ సభ్యులతో సమావేశమై రోడ్లు, డ్రైనేజీ, లైట్స్.మరియు ఇతర మౌలిక వసతుల సమస్యలపై చర్చించారు. స్థానికులు వివరించిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిన్నంగి వెంకటేష్, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, జక్కుల శ్రీనివాస్ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, ఆనంద్ కుమార్, శంకర్ నాయక్, కుంటి నాగరాజు, సుధాకర్ రెడ్డి, భారత్ కుమార్, ప్యాక్ వైస్ చైర్మన్ నల్తూరి క్రిష్ణ, వార్డు ప్రెసిడెంట్ నర్సింగ్ గౌడ్, నాయకులు చిన్నంగి మల్లేష్, ఉప్పరి క్రిష్ణ ముదిరాజ్, ఈ. శ్రీనివాస్, ఆకుల భాస్కర్, యూత్ సభ్యులు ఉప్పరి శివ, నాగరాజు ముదిరాజ్, సతీశ్ ముదిరాజ్, ఉప్పరి శివ భార్గవ్, శ్రీకాంత్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, కోర్వి సత్యనారాయణ, వేణు ముదిరాజ్, తదితరులతో పాటు మహిళలు, యువ నాయకులు, బస్తీ సభ్యులు పాల్గొన్నారు.



## కొలన్ సులోచన మృతికి కాల్వ సుజాత సంతాపం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లిలికొలన్ హన్మంత్ రెడ్డి మాతృమూర్తి, కీ.శే. కొలన్ సులోచన ఈ నెల 9 వ తేదీన అకాల మరణం చెందడంతో, ఈరోజు ఆయన నివాసానికి పలువురు ప్రముఖులు విచ్చేసి సంతాపం తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కొలన్ హన్మంత్ రెడ్డి పరామర్శించి, సులోచనమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు సులోచన మృతి పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారుఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఖేలో ఇండియా యూత్ గేమ్స్ గట్కా సెలెక్షన్స్ అట్టహాసంగా

పటాన్ చెరు (వాయిస్ టుడే) : పటాన్‌చెరు, సంగారెడ్డి: ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని మైత్రి గ్రౌండ్‌లో గట్కా క్రీడా సెలెక్షన్స్ అట్టహాసంగా నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు గట్కా క్రీడాకారుల ఎంపికలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తదుపరి దశకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 20న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న గట్కా క్యాంప్‌కు హాజరు కానున్నారని గట్కా అసోసియేషన్ ఆఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కిండిదొడ్డి ప్రేమ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా గట్కా జూనియర్, సీనియర్ విభాగాల్లో రాష్ట్రస్థాయి సెలెక్షన్స్ కూడా నిర్వహించారు. రాష్ట్రస్థాయి సెలెక్షన్స్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారు. వీరు సెప్టెంబర్ 28, 29 తేదీల్లో జమ్మూ కాశ్మీర్‌లో జరగనున్న జాతీయ స్థాయి గట్కా ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, రాజు మాస్టర్, శాస్త్రి మాస్టర్ పాల్గొని ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. క్రీడాకారులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు గట్కా అసోసియేషన్ ఆఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కిండిదొడ్డి ప్రేమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ధర్మేందర్, తిప్పన, ట్రెజరర్ కిషోర్ ప్రత్యేకంగా కృషి చేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ కుమార్, అనుముల తికారం సహకారం అందించారు. ఈ సందర్భంగా గట్కా అసోసియేషన్ ఆఫ్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ కిండిదొడ్డి ప్రేమ్ కుమార్ ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ క్యాంప్‌కు ఎంపికైన క్రీడాకారులు ఎల్‌బీ స్టేడియంలో జరిగే క్యాంప్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తదుపరి స్థాయికి ఎంపిక కావాలని, జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన క్రీడాకారులు జమ్మూ కాశ్మీర్‌లో జరిగే పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించి సంగారెడ్డి జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.



## ఏఐయూఈసీ జాతీయ వైస్ ప్రెసిడెంట్గా ఖదీర్ ఖాన్




నాచారం (వాయిస్ టుడే): ఏఐయూఈసీ జాతీయ వైస్ ప్రెసిడెంట్గా ఖదీరాఖాన్ ఎంపికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ ఉస్మానియా వర్సిటీలో ఈనెల 10, 11, 12 తేదీల్లో మూడు రోజుల పాటు జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీస్ ఉద్యోగులు కాన్ఫడరేషన్ జరిగింది. సదస్సులో ఉస్మానియా వర్సిటీ ఎన్జీవోస్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖదీరాఖాన్ జాతీయ వైస్లెసిడెంట్గా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్గా ఎంపికైన ఖదీరాఖాన్ను కేయూ ఎన్జీవోఎస్ అధ్యక్షకార్యదర్శులు బూర నవీన్, వల్లా-తిరుపతి, కోశాధికారి తాటి దామోదర్, కార్యదర్శులు సతీశ్బాబు, ప్రభాకర్, మహ్మద్ యూనస్, కృష్ణవేణిలు శాలువా, పుష్పగుచ్ఛం అందచేసి ఘనంగా సన్మానించారు. తెలం గాణ నుంచి ఖదీరాఖాన్కు జాతీయ కమిటీ వైస్ ప్రెసిడెంట్గా నియమిం చినందుకు జాతీయ కార్యవర్గ బాధ్యులకు కృతజ్ఞతలు ప్రకటించారు.

## ప్రసిద్ధ దర్శకుడు సుకుమార్‌ను కలిసిన గీతం అధ్యాపకుడు

**పరిశోధనా ప్రతుల సమర్పణ**

**సుకుమార్ పుస్తకానికి ముందుమాట**



పటాన్ చెరు (వాయిస్ టుడే) : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ జె.డి. ప్రభాకర్, ప్రఖ్యాత భారతీయ చిత్ర నిర్మాత, దర్శకుడు, కథా సంభాషణల రచయిత సుకుమార్ ను ఇటీవల కలిశారు. దేశీయ భాషల సామాజిక-ఆర్థిక ప్రాముఖ్యతను, సుస్థిర జాతీయాభివృద్ధిలో వాటి పాత్రను వివరిస్తూ తాను చేసిన పరిశోధనను ఆయనకు అందజేశారు. డాక్టర్ ప్రభాకర్ తన మూడు రచనలైన 'సోషియో-ఎకనామిక్ ప్రొఫైలింగ్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్', 'ఇండిజినస్ లాంగ్వేజెస్ యాజ్ ఇంజిన్స్ ఆఫ్ ఎకనామిక్ డెవలప్ మెంట్', 'లాంగ్వేజ్ (ఆర్థిక వ్యవస్థ -- భాష)'లను సుకుమార్ కు ఇచ్చారు. ఉపాధి, ఆర్థిక సమ్మిళతం, జాతీయాభివృద్ధికి దోహదపడగల వాటి సామర్థ్యాన్ని ప్రదర్శించడం ద్వారా, మాతృభాషా ఆధారిత విద్యతో సహా దేశీయ భాషలను బలోపేతం చేయాలని ఆయన పరిశోధన వాదిస్తుంది. డాక్టర్ ప్రభాకర్ కృషి హైడెల్ బర్గ్ విశ్వవిద్యాలయం, లండన్ విశ్వవిద్యాలయం, హంబోల్ట్ విశ్వవిద్యాలయంతో సహా ప్రతిష్టాత్మక అంతర్జాతీయ విద్యా సేకరణలలో నమోదు కావడం ద్వారా గుర్తింపు పొందింది. దృశ్య కథనం, కథన నిర్మాణం, కథా సంభాషణలలో (స్క్రీన్ రైటింగ్) సుకుమార్ విలక్షణమైన విధానాన్ని పరిశీలించే ఒక పాండిత్య గ్రంథమైన, డాక్టర్ ప్రవీణ్ యజ్జల రచించిన 'స్క్రీన్ ప్లే రైటర్ మాస్టర్ సుకుమార్' పుస్తకానికి డాక్టర్ ప్రభాకర్ ముందు మాటను కూడా రాశారు. సాంస్కృతిక పురోగతి, ఆర్థిక సాధికారత, జాతీయ అభివృద్ధికి కీలకమైన ఆస్తులుగా ఉన్న భారతీయ భాషలను పరిరక్షించడం, ప్రోత్సహించడంపై విద్యావేత్తలకు, సినిమా రంగానికి ఈ సమావేశం ఒక ఉమ్మడి చర్చకు వేదికగా నిలిచింది.

# విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి

**సమాజం నుండి మాదకద్రవ్యాలను తరిమికొట్టాలి**

**ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలి**

**క్రీడలు.. క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక ప్రథమ జాతీయస్థాయి ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీలు**

**లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**వివిధ రాష్ట్రాల నుండి హాజరైన క్రీడాకారులు**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

**కృతజ్ఞతలు తెలిపిన క్రీడాకారులు.. తల్లిదండ్రులు**




పటాన్ చెరు (వాయిస్ టుడే) : ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత, శారీరక ధారుడ్యత కోసం విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని.. నియోజకవర్గంలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో ఎమ్మెల్యే జిఎంఆర్ సౌజన్యంతో ఛాంపియన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక ప్రథమ జాతీయ స్థాయి కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పటాన్చెరు కేంద్రంగా జాతీయ స్థాయిలో కరాటే, కుంగ్ ఫూ పోటీలు నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది క్రీడాకారులు టోర్నమెంట్ కు హాజరు కావడం పటాన్చెరు నియోజకవర్గం యొక్క ఖ్యాతిని నలుదిశలా చాటి చెప్పినట్లు అయ్యిందని అన్నారు.

చిన్ననాటి నుండి తనకు క్రీడలు అంటే ఎంతో మక్కువ అని, నియోజకవర్గ స్థాయిలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానాన్ని ఆధునికరించడంతోపాటు.. ఏడాది పొడవునా వివిధ క్రీడ అంశాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ స్థాయి క్రీడాకారుల కోసం నియోజకవర్గ వ్యాప్తంగా మూడు మినీ స్టేడియాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత సమాజంలో మాదకద్రవ్యాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని. సమాజం నుండి వాటిని తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశ నుండి పిల్లలకు వాటి దుష్పరిమానాలను వివరించాలని కోరారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల పైన ఆసక్తి పెంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. క్రీడాకారులకు ఎటువంటి సహకారం కావాలన్న తనను సంప్రదించాలని కోరారు.

జాతీయస్థాయి పోటీలు నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు నిర్వాహకులు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, రామ్మోహన్, షకీల్, చంద్రకుమార్, కరాటే మాస్టర్లు లక్ష్మణ్, రాజు, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులు, తల్లిదండ్రులు, అకాడమీ మాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## మట్టి వినాయకుని పూజించండి, పర్యావరణన్ని రక్షించండి

**బొల్లారం బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి**

**బొల్లారంలో పాత్రికేయుల చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమల పంపిణి**

పటాన్ చెరు (వాయిస్ టుడే) : మట్టి వినాయకున్ని పూజిచండి, పర్యావరణన్ని రక్షించండి అని బొల్లారం బీజేపీ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి కోరారు. ఆదివారం బొల్లారం డివిజన్ పరిధిలోని బీజేపీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చెసిన మట్టి వినాయక ప్రతిమలను పాత్రికేయుల చేతుల మీదుగా పంపిణి చేయించారు. ఈ సందర్బంగా విలేకరులు జి. రామకృష్ణ,కృష్ణ కిషోర్, నరసింహ రెడ్డి మట్టి వినాయకుల ప్రతిమలను స్థానిక ప్రజలకు పంపిణి చేసారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆనంద్ కృష్ణ రెడ్డి పిలుపునిచ్చారు. భక్తి శ్రద్దలతో వినాయకున్ని పూజించి వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సందర్బంగా ఆనంద్ కృష్ణ రెడ్డి బొల్లారం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి, సమ్మయ్య,మోహన్,మోహిత్, బొల్లారం మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.




## అల్విన్ కాలనీలో మట్టి గణపతుల పంపిణీ

**మట్టి గణపతుల పంపిణీకి విశేష స్పందన**

**పర్యావరణ పరిరక్షణకు టీమ్ PAR పిలుపు**

**మట్టి గణపతుల పూజతో పర్యావరణానికి మేలు**

**యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి**

పటాన్ చెరు (వాయిస్ టుడే) : పర్యావరణ పరిరక్షణలో భాగంగా.. టీమ్ ాూా= ఆధ్వర్యంలో ఆదివారం జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అల్విన్ కాలనీలోని మల్లన్న ఆలయం వద్ద కార్యక్రమానికి తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆదిత్యరెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయన విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను పూజించాలని, ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినాయకుడి విగ్రహాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి.. జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్‌లతో కలిసి అందజేసిన ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు పాలడుగు సంపత్ కుమార్ గుప్తా.. ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరుల దృశ్యం.

- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి )

## శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి వార్షిక బ్రహ్మోత్సవాల ముస్తాబైన సిద్ధి గణపతి దేవస్థానం



పటాన్ చెరు (వాయిస్ టుడే) : ఇస్నాపూర్ మున్సిపల్ రుద్రారం పరిధిలోగల శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానం వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా విద్యుత్ దీపాలంకరణ పుష్పాలంకరణ తో ముస్తాబైన సిద్ధి గణపతి దేవస్థానం అనంతరం దేవస్థాన ఈవో లావణ్య మాట్లాడుతూ భక్తులకు స్వామివారిని దర్శించుటకు క్యూలైన్స్ ఏర్పాటు చేయుట తాగునీటి సౌకర్యం అన్నసంతర్పణ క్యూలైన్ మరియు పార్కింగ్ ఏర్పాటు చేయడం మన దేవస్థానంలో ఎస్ ఎస్ క్యూ లైన్ ఏర్పాటు చేయుటకు దాత చుండూరు నాగసాయి ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని ఇందిరా ప్రియదర్శిని అరవింద ఫార్మర్స్ కంపెనీ వారు రూ.3,80,516/- దేవస్థానం కు చెక్ ఇచ్చినారు. శ్రీ సిద్ధి గణపతి ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో లావణ్య , జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ అర్చకులు,రుద్రారం గ్రామ నాయకులు లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎం.పీ.ఆర్.కృష్ణన్నకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీసీ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి భీమ్ రాజు

హైదరాబాద్ : సెప్టెంబర్ 13;( వాయిస్ టూ డే): గత 50 సంవత్సరాలుగా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్. కృష్ణన్నను బీసీ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి భీమ్ రాజు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎత్తరి భీమ్ రాజు కృష్ణన్నను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎత్తరి భీమ్ రాజు మాట్లాడుతూ.. "విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న ఆర్. కృష్ణన్న సేవలు స్ఫూర్తిదాయకం. 2014--18లో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఎంపీగా ప్రజలకు సేవలందిస్తూ బీసీల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# పేట్రేగిపోతున్న ఎక్సైజ్ కమిషనర్ అవినీతి అక్రమాలు



**ప్రభుత్వ నిబంధనలకు పాతర... కాసులు ఇచ్చిన వారికి పోస్టింగ్స్**

**గంజాయి కేసులోనూ కమీషనర్ నాటకాలు...!**

**కోటి రూపాయలిస్తే కోర్టును మోసం చేసిన వారిని కాపాడటమేనా?**

**ఒక్క గంజాయి కేసు.. పంచనామా ఫోర్జరీలు.. కోట్ల రూపాయల బదలాయింపు**

**ఈగల్ టీంలు పెట్టినా.. ఈ అవినీతి అధికారుల నుంచి రక్షణ ఏదీ?**

**ఎక్సైజ్ కమిషనర్ తీరుపై రాచాల యుగంధర్ గౌడ్ ధ్వజం**

బషీర్ బాగ్ : సెప్టెంబర్ 13 ( వాయిస్ టుడే ): ఇటీవల ఎక్సైజ్ శాఖలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాచాల మాట్లాడుతూ..... రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ తీవ్ర అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని, అతని అవినీతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఆయనను రాష్ట్రం నుంచి సాగనంపాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన సీఐ, ఎస్ఐ బదిలీలలో ప్రభుత్వ నిబంధనలకు పాతరేస్తు డబ్బులు ఇచ్చిన వారికే మంచి పోస్టింగ్స్ ఇచ్చారని విమర్శించారు. ఆయా పోస్టులను బట్టి ఒక్కో పోస్టుకు రూ. 30 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు ముడుపులు తీసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

ఈ అవినీతి బాగోతంలో కమిషనర్ తో పాటు మంత్రి సహాయకులు, గతంలో పనిచేసిన కొందరు ఉన్నతాధికారులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి రూ.కోట్లు దండుకున్నారని మండిపడ్డారు. దీంతోపాటు ఖమ్మం జిల్లా భద్రాచలంలో ఏసి ఎన్ఫోర్స్ మెంట్ ఒక గంజాయి కేసును పట్టుకొని పంచనామ రిపోర్టుతో సహా ఇద్దరు నిందితులను సీఐకి అప్పగిస్తే, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇచ్చిన పంచనామాను సిఐ చింపేసి, ఇద్దరు నిందితుల్లో ఒక్కరినే చూపించి అధికారుల సంతకాలను తానే ఫోర్జరీ చేసి కోర్టుకు నివేదించారని పేర్కొన్నారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ విచారణ జరిపి కమిషనర్ గారికి రిపోర్టు చేస్తే కంటితుడుపు చర్యగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ను అటాచ్ చేయడంతో పాటు సీఐని, కానిస్టేబుల్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు.

ఈ వ్యవహారంలో కూడా సీఐని డిస్మిస్ చేయకుండా కమిషనర్ దాదాపు రూ. కోటి లంచం తీసుకున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుందన్నారు. ఫోర్జరీ సంతకాలు చేసిన సీఐపై ఎందుకు ఫోర్జరీ కేసు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈమె గతంలో కూడా పట్టుకున్న గంజాయిని తక్కువగా చూపించి మిగిలిన గంజాయిని అమ్ముకుని రూ.కోట్లు దండుకున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయి. ఒకవైపు ప్రభుత్వం ఈగల్ టీమ్ లను ఏర్పాటు చేసి డ్రగ్స్ నివారణ చర్యల కోసం కృషి చేస్తుంటే... ఇలాంటి అవినీతి రాబందుల నుంచి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలను సైతం తప్పుదోవ పట్టించిన అవినీతి అధికారులను కమిషనర్ ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. ఎక్సైజ్ అధికారుల అవినీతి బాగోతానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తమవద్ద ఉన్నాయని, త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, డిజి విజిలెన్స్ ను కలిసి పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని, అంతేకాకుండా రాష్ట్ర హైకోర్టును కూడా ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చి తెలంగాణను భ్రష్టు పట్టిస్తున్న కమిషనర్ హరికిరణ్ ను తిరిగి ఆంధ్ర ప్రాంతానికి సాగనంపే వరకు బీసీ పొలిటికల్ జెఎసి పోరాటం సాగిస్తోందని స్పష్టం చేశారు.

మరి ఎక్సైజ్ శాఖలో ఇంత జరుగుతున్న కూడా సంబంధిత శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు మౌనం వహిస్తున్నారని, ఇదంతా మంత్రికి తెలిసి జరుగుతుందా? తెలియకుండా జరుగుతుందా? బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, మహేందర్ నాయుడు, గోటూరి రవీందర్ గౌడ్, బత్తుల జితేందర్, రేనట్ల మల్లేష్, ముత్యాల వినోద్ సాగర్, కృష్ణప్రసాద్, శ్రీధర్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా నేటి రాజకీయాల్లో అతిపెద్ద ఆయుధం

**బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టాలి**

**ప్రభుత్వ విప్పు.. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ల సమావేశం యాదగిరిగుట్టలోని మున్నూరు కాపు సత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. నేటి రాజకీయాల్లో సోషల్ మీడియా అత్యంత కీలకమైన, శక్తివంతమైన వేదికగా మారిందన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వాస్తవాలను చేరవేయడంతో పాటు, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆధారాలతో సమర్థవంతంగా తిప్పికొట్టాలని పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరేలా సోషల్ మీడియా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలు చారిత్రాత్మకమైనవని, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను విస్తృతంగా వివరించాలని అన్నారు.తెలంగాణను పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసి, ప్రస్తుతం కుట్ర రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బూత్ స్థాయి నుంచి సోషల్ మీడియా వేదికగా సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.ఆలేరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సోషల్ మీడియా బృందాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న సోషల్ మీడియా కార్యకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఆలేరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగురాలు అదృశ్యం

**దర్యాప్తు చేపట్టిన పోలీసులు..**



సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): బన్సీలాల్పేట్ పోలీస్స్టేషన్ పరిధిలో మానసిక దివ్యాంగురాలైన ఓ మహిళ అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సీసీ నగర్కు చెందిన ఉప్పలాల కవిత వద్ద ఆమె మేనకోడలు హేమలత (30) గత మూడేళ్లుగా ఉంటోంది. హేమలత తల్లిదండ్రులు గతంలోనే మృతి చెందగా, మానసిక ఎదుగుదల సరిగా లేకపోవడంతో కవిత ఆమెను సంరక్షిస్తోంది. శనివారం ఉదయం కవిత పని నిమిత్తం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్కు వెళ్లగా, ఆమె కుమారులు విశాల్, ఆకాష్ కూడా తమ పనులపై బయటకు వెళ్లారు. దీంతో ఇంట్లో హేమలత ఒక్కరే ఉంది. ఉదయం 10.30 గంటల సమయంలో కవిత తిరిగి ఇంటికి చేరుకోగా హేమలత కనిపించలేదు. కుటుంబ సభ్యులు పరి

## మాక్ అసెంబ్లీ పేరుతో చట్టసభను అవమానపరిచారు

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):- వారి నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రాడు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలు వారి పార్టీ ఆఫీసులో మాక్ అసెంబ్లీ నిర్వహిస్తారు... ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బి ఆర్ ఎస్ వ్యవహారశీలి పై విరుచుకుపడ్డారు. ఆదివారం పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన పిసిసి కార్యదర్శి బొజ్జ సంధ్యారెడ్డి తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. దేశానికే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన లో తీర్చిదిద్దుతుంటే.. ఓర్వలేని వారు ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని అన్నారు. 22ఏ తో సహా అనేక అంశాలను వక్రీకరిస్తున్నారని.. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాదరణను చూసి ఓర్వలేని బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు తమ రాజకీయ ఫెవికాల్ బంధంతో వ్యవహరిస్తున్నాయని ఐలయ్య విమర్శించారు. వీరేమో అసెంబ్లీలో మాట్లాడతారు... వారేమో అసెంబ్లీ వెలుపల మాక్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి తో పాటు స్పీకర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడతారు అంటూ.. తన రాజకీయ ప్రత్యర్థి పార్టీలను ఆయన నిశితంగా విమర్శించారు. వచ్చే 2029 ఎన్నికల్లో ఆ పార్టీలకు ఓటమి తప్పదని... అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజాభిమానం చూ రగొంటున్న కాంగ్రెస్ పార్టీదే మళ్లీ విజయమని ఆయన అన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ గణేష్ వేడుకలు నిర్వహించాలి

**సికింద్రాబాద్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ అనుముల శ్రీనివాస్..**

**వాహనదారులకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంతో పాటు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సికింద్రాబాద్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ అనుముల శ్రీనివాస్ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. హబ్సిగూడ జంక్షన్ వద్ద ఆదివారం గణేష్ ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదారులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల సమయంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని సూచించారు. పండుగ సందర్భంగా ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని తెలిపారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సోదరభావంతో జరిగేలా ప్రజలు సహకరించాలని ఏసీపీ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు, మహంకాళి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శోభన్బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంటీఎస్ రైలు ఢీకొని వ్యక్తి మృతి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన అల్వాల్–బొల్లారం రైల్వే మార్గంలో ఆదివారం చోటుచేసుకుంది. జీఆర్పీ పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.. మచ్చ బొల్లారం అల్వాల్లోని ఎంజీ నగర్కు చెందిన రాచమల్లు ధనరాజ్ (40) రైల్వే మార్గం వద్ద ఉన్న సమయంలో అల్వాల్ నుంచి బొల్లారం వైపు వెళ్తున్న ఎంఎంటీఎస్ రైలు ఢీకొట్టింది. రైలు ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలైన ధనరాజ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు రైలు లోకో పైలట్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న జీఆర్పీ ఎస్ఐ ఎస్.వి. సుబ్బారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. ప్రమాదం జరిగిన తీరుపై దర్యాప్తు చేపట్టి, తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.




## వైద్య సేవలు అందించడంలో గాంధీ మెడికల్ కాలేజ్ ప్రత్యేక గుర్తింపు సాధించింది

**పలువురు వక్తలు..**

**ఘనంగా 72వ వ్యవస్థాపక దినోత్సవం..**

**42 మంది మెరిట్ విద్యార్థులకు బంగారు పతకాలు..**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): వైద్య విద్యతో పాటు పేద, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో గాంధీ మెడికల్ కాలేజ్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కళాశాల 72వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆలుమ్ని అసోసియేషన్ హాలులో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలుమ్ని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.ఆర్. లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.వి. రత్నం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆలుమ్ని అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ డి. రాజారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. ఇందిర, గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తోట ఉషారాణి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాంధీ మెడికల్ కాలేజ్ ఎన్నో దశాబ్దాలుగా నాణ్యమైన వైద్య విద్యను అందిస్తూ, ప్రతిభావంతులైన వైద్యులను సమాజానికి అందిస్తోందన్నారు. వైద్య విద్యార్థులు కేవలం విద్య, నైపుణ్యాలకే పరిమితం కాకుండా రోగుల పట్ల మానవతా దృక్పథం, సేవా భావాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. వైద్య వృత్తిలో నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తూ సమాజానికి ఉపయోగపడే వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కాగా, కళాశాలలో యూజీ, పీజీ, సూపర్ స్పెషాలిటీ కోర్సులు, వివిధ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 42 మంది విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. ఆయా కోర్సులు, విభాగాల్లో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అవార్డులు అందుకున్న విద్యార్థులను అధ్యాపకులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు, వివిధ విభాగాల అధిపతులు, సీనియర్ అధ్యాపకులు, వైద్యులు, ఆలుమ్ని అసోసియేషన్ సభ్యులు, పూర్వ విద్యార్థులు, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ద



## సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**సీఆర్పీలను రెగ్యులర్ చేయాలి**

**'ప్రామిస్ డే' సందర్భంగా ఇందిరాపార్క్ వద్ద సీఆర్పీ యూనియన్ తెలంగాణ నిరసన**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): సమగ్ర శిక్షలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ (సీఆర్పీ)లను వెంటనే రెగ్యులర్ చేయాలని, 2023 సెప్టెంబర్ 13న ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఆర్పీ యూనియన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐటీయూసీ అనుబంధంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో సీఆర్పీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఆర్పీ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పాద్య నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 2023 సెప్టెంబర్ 13న వరంగల్లోని ఏకశిలా పార్క్ వద్ద సమగ్ర శిక్షలో పనిచేస్తున్న సీఆర్పీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులర్ చేస్తామని రేవంత్రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ఇచ్చిన మాటను గుర్తు చేస్తూ సెప్టెంబర్ 13ను 'ప్రామిస్ డే'గా నిర్వహిస్తున్నామని తెలిపారు.

సీఆర్పీలను రెగ్యులర్ చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు. ఎన్నో ఏళ్లుగా విద్యారంగంలో సేవలందిస్తున్న సీఆర్పీల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సీఆర్పీ యూనియన్ తెలంగాణ గౌరవ సలహాదారు బాలరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి సీఆర్పీలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సీఆర్పీల సేవలను గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు పూర్తవుతున్నా కాంట్రాక్ట్ ఉద్యోగులు, సీఆర్పీల సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. సీఆర్పీల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్ట దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి పోలే రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవియా, రాష్ట్ర నాయకులు మల్లేష్, యూసఫ్ అలీ, శివరాజ్, కృష్ణశంకర్, మధునాయక్, యాదగిరి, జలంధర్, సుదర్శన్, అశోక్, వెంకటేష్, నర్సింహ, లింగం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## జామియా నిజామియా-రాయిదుర్గ్ వక్ఫ్ భూములను పరిరక్షించాలి

**ఇందిరాపార్క్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): జామియా నిజామియా --రాయిదుర్గ్ వక్ఫ్ భూములను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ జామియా నిజామియా--రాయిదుర్గ్ వక్ఫ్ ప్రొటెక్షన్ అండ్ వక్ఫ్ బచావ్ తహ్రీక్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వహాబ్ నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. రాయిదుర్గ్--పన్మక్త ప్రాంతంలోని సర్వే నంబర్ 83/1లోని జామియా నిజామియా వక్ఫ్ భూముల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ౧+××జ వేలం ప్రక్రియలోకి వెళ్లిన సుమారు 10.63 ఎకరాల భూమికి సంబంధించి సుమారు రూ.2,889 కోట్ల విలువ ఉందని పేర్కొంటూ, ఆస్తి ద్వారా వచ్చే చట్టబద్ధమైన ప్రయోజనాలు జామియా నిజామియాకే దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాయిదుర్గ్ ప్రాంతంలో మిగిలి ఉన్న సుమారు 500 ఎకరాల వక్ఫ్ భూమిపై సమగ్ర సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించి డిమార్కేషన్ చేయాలని, భవిష్యత్ ఆక్రమణలను అరికట్టేందుకు బౌండరీ వాల్ నిర్మించాలని కోరారు. వక్ఫ్ భూముల రికార్డులను డిజిటలైజ్ చేసి భద్రపరచాలని, తెలంగాణవ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తులపై కూడా సమగ్ర సర్వే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. జామియా నిజామియా ప్రతిపాదించిన స్కిల్ అండ్ హెల్త్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని కోరారు. అలాగే వక్ఫ్ భూముల అంశాన్ని శాసనసభలో చర్చకు తీసుకువచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని, మీమ్ టీవీ ప్రతినిధులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అమ్జదుల్లా ఖాన్, అబ్రార్ హుస్సేన్ ఆజాద్, సైఫుల్లా ఖాన్, మాన్సూర్ షా, హబీబ్ ఒమర్ తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలి

**పీవోపీ గణపతులు వద్దు..**

**మట్టి గణపతులే ముద్దు : డీవైఎఫ్ఐ..**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలంతా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ కోరారు. డీవైఎఫ్ఐ హైదరాబాద్ సెంట్రల్ సిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట వద్ద ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనగంటి వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఎండీ. జావీద్ మాట్లాడుతూ.. "పీవోపీ గణపతులు వద్దు.. మట్టి గణపతులే ముద్దు" అనే నినాదంతో ప్రతి ఏడాది హైదరాబాద్‌లోని కాలేజీలు, బస్తీలలో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పీవోపీ, రసాయనాలతో తయారైన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటిలో హానికర పదార్థాలు కలిసే ప్రమాదం ఉందని, దీని ప్రభావం భవిష్యత్ తరాలపై పడుతుందని పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కొమ్ము విజయ్, జిల్లా ఉపాధ్యక్షులు పి. దేవేందర్, రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నాగేందర్, సీఐటీయూ జిల్లా నాయకులు రాములు, డీవైఎఫ్ఐ నాయకులు వినోద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కుల వివక్షపై సుమోటో కేసులు నమోదు చేయాలి

**దళితులపై వివక్ష, అవమానాలను సహించేది లేదు: ఎంపీ మల్లు రవి**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి): కుల వివక్షకు సంబంధించిన ఘటనలపై పోలీసులు సుమోటోగా కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. దళితులపై వివక్ష, అవమానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సామాజిక న్యాయ పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్పీకర్ ప్రసాదరావుపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మల్లు రవి పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాలు కలిసి కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన కోరారు. ఎస్సీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మెల్యే సామేలు, చట్టసభల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని ఎమ్మెల్సీ కోదండరామ్ కోరారు. కుల వివక్షకు వ్యతిరేకంగా జిల్లాల వారీగా ఉద్యమాలు చేపట్టాలని బెల్లయ్య నాయక్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేముల వీరేశం, నాగరాజు, అద్దంకి దయాకర్, హరగోపాల్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణనాథుల పూజతోనే పర్యావరణ పరిరక్షణ

**బండి రమేష్, మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ**



కూకట్‌పల్లి: సెప్టెంబర్ 13(వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, వినాయక చవితి సందర్భంగా మట్టి గణనాథులను పూజించి పర్యావరణహిత పండుగను జరుపుకోవాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకుని కేపీహెచ్‌బీ కాలనీ వసంత్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్ ప్రజలకు మట్టి గణనాథులను పంపిణీ చేశారు.

సర్దార్ పటేల్ నగర్, భగత్‌సింగ్ నగర్, వసంత్‌నగర్, మలేషియన్ టౌన్‌షిప్, గోపాల్‌నగర్, విశ్వాంబరి శీలా పార్క్ కాలనీలలో ప్రజలకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడటంతో పాటు మన సంప్రదాయాలను కాపాడిన వారమవుతామని అన్నారు. మట్టి విగ్రహాలను ఇంట్లోని స్వచ్ఛమైన నీటిలో నిమజ్జనం చేసి, అనంతరం లభించే మట్టిని మొక్కలకు వినియోగిస్తే సహజ ఎరువుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలంతా పర్యావరణహిత మట్టి గణనాథులను పూజించి వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. మందలపు సాయిబాబు చౌదరి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిలారి బాబు, మలేషియన్ టౌన్‌షిప్ అధ్యక్షులు కాకర్ల సురేష్ చౌదరి, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, చావా శ్రీనివాసరావు, కొదప రామారావు, కాజా నవీన్, చిలుకూరి గోవిందరాజు, రామ్ చౌదరి, లెక్చరర్ శ్రీనివాస్, నల్లమోతు ఫణి, శేషారావు, సురేష్, గంటా భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కట్ట సత్యనారాయణ చారి మృతి విశ్వబ్రాహ్మణ జాతికి తీరని లోటు

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**

నాచారం (వాయిస్ టుడే): కట్ట సత్యనారాయణ చారి మృతి విశ్వబ్రాహ్మణ జాతికి తీరని లోటు అని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. విశ్వబ్రాహ్మణ జాతి ఐక్యత కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆదివారం జరిగిన కట్ట సత్యనారాయణ సంతాప సభకు శాసనమండలి ఫ్లోర్ లీడర్ మధుసూదనాచారి, కుందారం గణేష్ చారి, లాల్ కోట వెంకటాచారి, రంగాచారి, దుబ్బాక కిషన్ రావు, మారోజు వినోద్ కుమార్, సుదర్శన చారి, రాఘవాచారి, బ్రహ్మచారి, వల్లబోజు నరసింహ చారి హాజరై సత్యనారాయణ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుందారం గణేష్ చారి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయంలో కట్ట సత్యనారాయణ చారి తో కలిసి ఎన్నో పోరాటాలు చేసి విశ్వబ్రాహ్మణులకు ఉపయోగపడే విధంగా ఎన్నో జీవోలు తీసుకు వచ్చామని గుర్తు చేశారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘానికి సత్యనారాయణ చారి ఎనలేని సేవలను అందించారని ఇలాంటి మహనీయుని కోల్పోవడం జాతికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును కాపాడేందుకు అప్రమత్తంగా పనిచేయాలి

**మాధవరం కృష్ణారావు, శంబిపూర్ రాజు దిశానిర్దేశం**

కూకట్‌పల్లి: సెప్టెంబర్ 13(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా ఓట్లు కోల్పోయిన ప్రజలకు అండగా నిలిచి, వారి ఓటు హక్కును కాపాడేందుకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు సూచించారు. ఆదివారం శంబిపూర్ రాజు క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో చాలామంది ఓట్లు కోల్పోయారని, సరైన అవగాహన లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు వివరించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలని, అవసరమైన గుర్తింపు కార్డులు, ఇతర ధ్రువపత్రాలకు సంబంధించిన విషయాల్లో అధికారుల వద్ద వారికి సహకరిస్తూ, ఓటు హక్కు కోల్పోకుండా పర్యవేక్షించాలని దిశానిర్దేశం చేశారు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఓటు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఓటు హక్కుపై అవగాహన లేని ప్రజలకు పూర్తి సమాచారం అందించి, వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, సాయిబాబా, నాయకులు రవి యాదవ్, సురేందర్ యాదవ్, కలిదిండి రోజా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తాం. .

**బీసీ సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ మేకల శ్రీనివాస్ యాదవ్**



నాచారం (వాయిస్ టుడే): చట్టసభల్లో 50% బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో పోరాటం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మేకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం విద్యానగర్ బీసీ భవన్ లో ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ నేతృతంలో మేకల శ్రీనివాస్ యాదవ్ ఆర్ కృష్ణయ్యను కలసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ అణగారిన వర్గాల కోసం ఆర్ కృష్ణయ్య నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఆయన పోరాటం ఫలితంగానే అణగారిన వర్గాల్లో చైతన్యం వచ్చిందని పేద కుటుంబాల్లో విద్య ఉద్యోగ ఉపాధి కలిగిందని తెలిపారు. ఇక ముందు కూడా బీసీ వర్గాల కోసం హాస్టల్స్ గురుకుల పాఠశాలలు స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఆర్ కృష్ణయ్య నేతృతంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొండ రమేష్, అరుణ్, వినయ్ కుమార్, ఎం శ్రీధర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓనం వేడుకల్లో ముఖ్య అతిథిగా వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి: సెప్టెంబర్ 13(వాయిస్ టుడే): ఓనం పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నవోదయ మలయాళీస్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓనం వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాంగణాన్ని రంగురంగుల పుష్పాలతో అలంకరించి సంప్రదాయబద్ధంగా వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వడ్డేపల్లి రాజేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓనం పండుగ కేరళ సంస్కృతి, సంప్రదాయాలు, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. భిన్న ప్రాంతాలు, భాషలు, సంస్కృతులకు చెందిన ప్రజలు పరస్పర గౌరవం, ఆత్మీయతతో కలిసి మెలిసి జీవించడమే భారతీయ సంస్కృతి గొప్పతనమని రాజేశ్వరరావు పేర్కొన్నారు. ఓనం వేడుకలను సంప్రదాయబద్ధంగా, అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వడ్డేపల్లి రాజేశ్వరరావును పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, స్థానిక నాయకులు, మహిళలు, యువత, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓనం వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## ఖో-ఖోలో శ్రీనిధి గ్లోబల్ స్కూల్ సత్తా!



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి అండర్-14 పోటీల్లో ద్వితీయ స్థానం సుమారు 40 జట్ల మధ్య హోరాహోరీ పోరు.. విద్యార్థుల ప్రతిభకు అభినందనలు కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి అండర్-14 ఖో-ఖో పోటీల్లో శ్రీనిధి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. సుమారు 40 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించిన శ్రీనిధి గ్లోబల్ స్కూల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి సత్తా చాటింది. బాచుపల్లి సమీపంలోని సూర్య గ్లోబల్ స్కూల్ వేదికగా నిర్వహించిన ఈ పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ప్రతి మ్యాచ్‌లోనూ విద్యార్థులు సమన్వయం, వేగం, క్రమశిక్షణతో ఆడి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు. చివరి వరకు పట్టుదలతో పోరాడి రన్నర్స్‌అప్‌గా నిలిచారు.

విద్యార్థులు సాధించిన ఈ విజయంపై శ్రీనిధి గ్లోబల్ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. పాఠశాల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ కోమలాదేవి విజేత విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ శిక్షణ అందిస్తున్న కోచ్ శ్రీకాంత్‌ను ప్రత్యేకంగా అభినందించి, ఆయన మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు.కోచ్ శ్రీకాంత్ పర్యవేక్షణలో విద్యార్థులు క్రమశిక్షణతో, నిరంతర సాధనతో పోటీలకు సిద్ధమయ్యారని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థుల కృషి, జట్టు సమన్వయం, పట్టుదలే ఈ విజయానికి కారణమని తెలిపింది. విద్యార్థులతో పాటు కోచ్ శ్రీకాంత్‌ను ఉపాధ్యాయులు కూడా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని ఉన్నత విజయాలు సాధిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని యాజమాన్యం ఆకాంక్షించింది.

# ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాల పంపిణీ





ఖమ్మం:వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర భక్తులకు ఎకో ఫ్రెండ్లీ మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేశారు. ఖమ్మం, కొత్తగూడెం ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేకంగా తయారు చేయించిన మట్టి విగ్రహాలతో పాటు వినాయక పూజకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. విగ్రహంతో పాటు పత్రి, జంధ్యం, వస్త్రం, పసుపు, కుంకుమ, చక్కెర, నెయ్యి, కొబ్బరికుడుక, పోకచెక్కలు, అగ్గిపెట్టె, అగరుబత్తీలు, హారతి కర్పూరం, కంకణాలు, అక్షింతలు తదితర పూజా సామగ్రిని అట్టపెట్టెల్లో భద్రపరిచి భక్తులకు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటేలా మట్టి విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేయించారు. అట్టపెట్టెలపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ తన్నీరు హరీశ్‌రావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చిత్రాలను ముద్రించారు. ఖమ్మం బురహాన్‌పురంలోని ఎంపీ రవిచంద్ర క్యాంపు కార్యాలయంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ పలువురు భక్తులకు విగ్రహాలు, పూజా సామగ్రిని అందజేశారు. కొత్తగూడెంలో డీఎస్పీ ఆదినారాయణ, త్రీ టౌన్ సీఐ కరుణాకర్ తదితర పోలీసు సిబ్బందికి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకుడు భీమా శ్రీధర్ విగ్రహాలను అందజేశారు. గాజుల రాజం బస్తీలో మాజీ కౌన్సిలర్ బండారు రుక్మేందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు భక్తులకు ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

## పర్యావరణ హితంగా వినాయక చవితి నిర్వహించాలి

**- మట్టి విగ్రహాలనే పూజిద్దాం..
డీజేలకు దూరంగా ఉందాం**

**- పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు రంగయ్య పిలుపు**



హైదరాబాద్, సెప్టెంబర్ 13: వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణానికి హాని కలగకుండా సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి (ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.సిహెచ్. రంగయ్య భక్తులకు పిలుపునిచ్చారు. విగ్రహ ప్రతిష్ఠాపన మొదలుకొని నిమజ్జనం పూర్తయ్యేంత వరకు ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడేలా వ్యవహరించాలని కోరారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. రసాయనాలతో కూడిన విగ్రహాలకు బదులుగా మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించి భారతీయ సంస్కృతిని, ప్రకృతిని కాపాడాలని సూచించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే డీజేలకు దూరంగా ఉండాలని, మండపాల్లో భక్తి పాటలు, ఆధ్యాత్మిక భజనలతో నవరాత్రుల శోభను ఇనుమడింపజేయాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. సాధ్యమైనంత వరకు ఇళ్ల వద్దే బకెట్లు, కృత్రిమ తొట్టెల్లో నిమజ్జనం పూర్తి చేసుకోవాలని రంగయ్య సూచించారు. నిమజ్జనం పేరిట చెరువులు, నదులు, ఇతర సహజ నీటి వనరులను కలుషితం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ నిబంధనలకు అనుగుణంగా నిమజ్జన ఏర్పాట్లు జరిగేలా అధికార యంత్రాంగం కూడా తగిన చర్యలు చేపట్టాలని, అధికారులు, భక్తులు, ఉత్సవ నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి పండుగను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే ఎన్ వి కృష్ణయ్య 20 వ వర్ధంతి సభ

రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): సిరిసిల్ల పట్టణం లోని శాంతినగర్ చౌరస్తా లో గల చా×ఖీఖ న్యూ జిల్లా కార్యాలయశీ ఆవరణ లో ఎన్ వి కృష్ణయ్య 20 వ వర్ధంతి సభ సోమిశెట్టి దశరథం చా×ఖీఖ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన ఘనం గా నిర్వహించారు . ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథి గా చా×ఖీఖ న్యూ రాష్ట్ర కమిటీ సభ్యులు వొల్లాల కిషోర్ మాట్లాడుతూ, ఎన్ వి కృష్ణయ్య నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం యాతలూరు గ్రామంలో జన్మించి ఉన్నత విద్య ను కళాశాల లో అభ్యసిస్తున్న సమయం లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది పార్టీ కి విధేయుడు అయి పార్టీ ఆదేశాల మేరకు సిరిసిల్ల శాసనసభ కు 1989 లో పోటీ చేసి అఖండ మెజార్టీ తో గెలుపొందారు. ఎన్ వి కృష్ణయ్య సిరిసిల్ల ప్రాంతం లో జరిగినటు వంటి అనేక కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి ఇక్కడ కార్మికుల సమస్యల మీద ఎప్పటి కప్పుడు అసెంబ్లీ లో లేవనెత్తి నారు. తునికాకు సమస్య, బీడీ కార్మికుల సమస్య పై, అనేక పోరాటాలు నిర్వహించారు. ఎన్ వి కృష్ణయ్య కు నివాళులు అర్పించడం అంటే ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే, అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మచ్చ అనసూర్య, జక్కని త్రివేణి, సైజింగ్ వర్కర్స్ యూనియన్ ఎలిగేటి రాము, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ గుజ్జ దేవదాసు, ఆకన సత్తయ్య, బొల్లబత్తినీ ఎల్లయ్య, రాచకొండ నారాయణ,నల్ల నారాయణ, బొద్దుల శ్రీహరి,పాక నరస

# మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

**ప్రపంచవ్యాప్తంగా మున్నూరు కాపులు కుటుంబ సభ్యత్వం తీసుకోవాలి**

**సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు**
**కొండా దేవయ్య పటేల్**



ఖమ్మం, సెప్టెంబర్ 13: మున్నూరు కాపు కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ డిమాండ్ చేశారు. మున్నూరు కాపుల జనాభా, సామాజిక స్థితిగతులను కచ్చితంగా గుర్తించేందుకు ప్రతి కుటుంబం సంఘం సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ హాలులో ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్స్ సంఘం ఆధ్వర్యంలో కుటుంబ సభ్యత్వ నమోదు వెబ్‌సైట్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండా దేవయ్య పటేల్ మాట్లాడారు.

తెలంగాణలో మున్నూరు కాపుల జనాభా గతంలో ఉన్న స్థానం నుంచి ఐదో స్థానానికి పడిపోయిందని, తమ జనాభాకు తగిన ప్రాతినిధ్యం లభించడం లేదని అన్నారు. దీనివల్ల రాజకీయంగా వెనుకబడటంతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లోనూ నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని ఆశించామని, అయితే గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తోందని ఆరోపించారు.

**ప్రపంచవ్యాప్తంగా సభ్యత్వ నమోదు**

ప్రపంచంలో ఎక్కడ నివసిస్తున్నా మున్నూరు కాపులు సంఘం వెబ్‌సైట్ ద్వారా కుటుంబ సభ్యత్వం నమోదు చేసుకోవాలని దేవయ్య పటేల్ కోరారు. సభ్యత్వ నమోదు ద్వారా మున్నూరు కాపుల వాస్తవ జనాభా, కుటుంబాల సంఖ్యపై స్పష్టమైన అవగాహన వస్తుందని తెలిపారు.

మున్నూరు కాపులలో మరో ఎనిమిది కులాలను చేర్చేందుకు కొందరు ప్రయత్నించగా, తాము వాటిని అడ్డుకున్నామని అన్నారు. అయినప్పటికీ తిరస్కరించిన కులాలకు చెందిన వారు వెబ్‌సైట్ ద్వారా సభ్యత్వం తీసుకుంటే గ్రామ, మండల కమిటీల ద్వారా విచారణ జరిపి, అర్హత లేకుంటే సభ్యత్వాన్ని తొలగిస్తామని స్పష్టం చేశారు.

**కార్పొరేషన్ ఏర్పాటు.. నిధులు ఏవీ?**

రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి ప్రకటించిందే తప్ప, దానికి తగిన నిధులు కేటాయించలేదని దేవయ్య పటేల్ విమర్శించారు. మున్నూరు కాపుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కార్పొరేషన్ ద్వారా విస్తృతంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

**అనంతరం కుటుంబ సభ్యత్వ నమోదు వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు.**

కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, నాయకులు రాపర్తి శరత్, మాటేటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శివసేన అధ్యక్షుడు డా. గణేష్ గౌటే జన్మదిన వేడుకలు

**లయన్స్ అభయ బంజారా ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం**

హైదరాబాద్, సెప్టెంబర్ 13: శివసేన పార్టీ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే జన్మదిన వేడుకలను లయన్స్ అభయ బంజారా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ రాజేంద్రప్రసాద్, లయన్ చంద్రశేఖర్, పీఆర్వో లయన్ రాఘవేంద్ర (అడ్వకేట్), లయన్ పీఎస్ఎన్ రాజులతో పాటు డాక్టర్ గణేష్ గౌటే, స్వప్న గౌటే, తేజస్విని గౌటే, విష్ణువర్ధన్ గౌటే తదితరులు పాల్గొని పేదలకు స్వయంగా ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 'మానవ సేవే మాధవ సేవ' అనే భావనతో ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పుట్టినరోజుల వంటి ప్రత్యేక సందర్భాల్లో ఆడంబరాలకు పోకుండా, ఆపన్నులకు అండగా నిలిచే సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం డాక్టర్ గణేష్



గౌటేకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## గణేష్ ఉత్సవాల వేళ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

**సికింద్రాబాద్ జోన్ సెంట్రల్ పీస్ కమిటీ**

సికింద్రాబాద్, సెప్టెంబర్ 13: రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సికింద్రాబాద్ జోన్ పరిధిలోని గణేష్ మండపాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణపై సెంట్రల్ పీస్ కమిటీ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించింది. నగరంలో ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, మతసామరస్యంతో నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు అధికారులు, పీస్ కమిటీ ప్రతినిధులు ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. మండపాల వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ డీసీపీ ఎం.ఎస్. రక్షితా కృష్ణమూర్తి ఐపీఎస్, అడిషనల్ డీసీపీ జోగుల నర్సయ్య, చిలకలగూడ ఏసీపీ శశాంక్ రెడ్డి, గాంధీనగర్ ఏసీపీ యాదగిరి, ఓయూ ఏసీపీ జగన్ తో పాటు జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు. అలాగే సెంట్రల్ పీస్ కమిటీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, మాజీ ఏజీపీఏ అబ్దుల్ కబీర్, ఉపాధ్యక్షులు ఫరీదుద్దీన్ యూనుస్, మాడపు చంద్రశేఖర్, డాక్టర్ యూసుఫ్ హమీది, కన్వీనర్ సయ్యద్ ఖలీద్ షా చిస్తీ, సభ్యులు శ్రీలత, బసంతి కౌర్, మల్లం రమేష్, అరఫాత్, మొహమ్మద్ అలీ, జహంగీర్, తదితరులు హాజరయ్యారు.

## జేవీఆర్ ఎలక్ట్రిక్ ఈవీ స్కూటర్ల షోరూమ్ ప్రారంభం

**వ్యాపార రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి: కొండ దేవయ్య పటేల్**

కోదాడ: ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ జల్లేపల్లి వెంకటేశ్వరరావు



(జేవీఆర్) నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ ఈవీ స్కూటర్ల షోరూమ్‌ను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు, తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు జేవీఆర్‌కు అభినందనలు తెలిపారు. తెలంగాణ మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ.. జల్లేపల్లి వెంకటేశ్వరరావు గతంలో సినీ రంగంలో రాణించారని, అనంతరం వ్యాపార రంగంలోనూ తనదైన గుర్తింపు సాధించారని అన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో అడుగుపెట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఈవీ రంగంలో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జేవీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణతోపాటు ఇంధన వ్యయాన్ని తగ్గించడంలో ఎలక్ట్రిక్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, భవిష్యత్‌లో వీటికి మరింత ఆదరణ పెరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు పటేల్, సులోచన పటేల్, ఏనుగుల వీరాంజనేయులు పటేల్, ఏనుగుల ఎల్లేశ్వరరావు పటేల్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎస్కే బషీర్, బీజేపీ సీనియర్ నాయకుడు కనగాల వెంకట్రామయ్య, సీపీఎం సీనియర్ నాయకుడు జుట్టుకొండ బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

వాయిస్

హైదరాబాద్
సోమవారం 14 సెప్టెంబరు 2026



## య్య, పాక లక్ష్మి, బి. ప్రభు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొని నివాళులు

### హిందూ సంస్కృతి ప్రతిబింబించేలా నిర్వహించాలి..!

పెద్దపల్లి జిల్లా: సెప్టెంబర్. 13 (వాయిస్ టుడే) గోదావరిఖని: స్థానిక విశ్వహిందూ పరిషత్ భవనం శారద నగర్ లో గణేష్ ఉత్సవ సమితి మరియు బ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు 14వ తేదీ సోమవారం ప్రతిష్టాపన 23వ తేదీ బుధవారం రోజున నిమజ్జన కార్యక్రమం సామూహికంగా గోదావరిఖని, రామగుండం కార్పొరేషన్లో నిర్వహించడం జరుగుతుందని మండప నిర్వాహకులు తొమ్మిది రోజులు అనంతరం పదవ రోజున నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకోవడం మన ప్రాంతంలో ఆనవాయితీ అని తెలపడం జరిగింది. హిందూ సాంప్రదాయం సంస్కృతి ప్రతిబింబించేలా ఉత్సవాలు జరపాలని సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ నేటి యువతకి భవిష్యత్తు యువతకి మన సాంప్రదాయం సంస్కృతి నేర్పించాలని మండప నిర్వాహకులకు ఉత్సవ సమితి పిలుపునివ్వడం జరిగింది. ప్రతి గణేష్ మండపంలో బాల గంగాధర్ తిలక్ శివాజీ మహారాజ్ చిత్రపటాల ఏర్పాటు చేయాలని గణేష్ ఉత్సవాలు యొక్క ప్రాముఖ్యతను యువతకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉత్సవ సందర్భంగా అధ్యక్షులు కొల్లూరి శ్రీనివాస్, కార్యదర్శి రావుల శ్రీనివాస్, అయోధ్య రవీందర్, అడిగొప్పుల రాజు, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వొజ్జల వెంకటేశ్వర శర్మ, గోవర్ధనగిరి శశిధర ఆచార్యులు, మాధవరపు వెంకటరావు, ఇసంపల్లి వెంకన్న, మునిగాల సంపత్, మ్యాడగొని రవీందర్, సంపత్ యాదవ్, ములుకుంట్ల శ్రీనివాస్, ఆరెల్లి జలంధర్, మొడెం సురేందర్, బండ సమ్మన్న, కొండపర్తి లింగన్న, మెడగొని అరవింద్, బండ రాజేశం, రాజమల్లు, మద్దెల శ్రీనివాస్, మోహన్, లలితమ్మ, భవాని, వీణ, లక్ష్మీనారాయణ, రాజన్న, పవన్ శర్మ, వంశీ శర్మ, రాజ నరేశ శర్మ, జిమ్ము సమ్మన్న, గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

### మట్టి విగ్రహాలతోనే వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి : తుల ఉమా

సిరిసిల్ల, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, సంప్రదాయాలను కాపాడు కుంటూనే పర్యావరణాన్ని సంరక్షించుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమా అన్నారు. వినాయక చవితి సందర్భం గా సిరిసిల్ల ప్రెస్క్లబ్ లో ప్రతిష్ఠించేందుకు ప్రెస్క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్ కు బీఆర్ఎస్ పార్టీ తరపున మట్టి వినాయక విగ్రహాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, పట్టణ కార్యదర్శి మ్యాన రవి, బోల్లి రామ్మోహన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేయాలి.

### -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు.

సిరిసిల్ల, సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ ని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. సిరిసిల్ల పట్టణం లోని 39 వార్డుల వార్డు అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, బూత్ లెవెల్ ఏజెంట్ల తో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా సూర దేవరాజు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి గా చేయడం తో పాటు రాష్ట్రం లో మరోసారి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకురావాలంటే పార్టీ ని బూత్ స్థాయి నుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వార్డు అధ్యక్షుడు, బూత్ లెవెల్ ఏజెంట్ తమ పరిధి లోని ప్రతి పోలింగ్ బూత్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న ూ×= ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అక్టోబర్ 7, 2026 వరకు గడువు ఉన్నందున, నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత ఫారాలను పూర్తి చేసి సమర్పించారా లేదా అనే విషయాన్ని ప్రతి వార్డు అధ్యక్షుడు పరిశీలించాలన్నారు. 39 వార్డుల్లో ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పనిచేసి ఓటర్ల కు అవసరమైన అవగాహన కల్పించాలని సూచించారు.

బూత్ స్థాయి లో పార్టీకి బలమైన పునాది ఏర్పడితేనే కాంగ్రెస్ పార్టీ ని సిరిసిల్ల పట్టణం లో రెట్టింపు బలోపేతం చేయగలమని అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో, ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. దళిత నాయకులను అవమానించే విధంగా వ్యవహరించే పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. దళితుల గౌరవం, హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, ప్రధాన కార్యదర్శులు నీలి రవీందర్, నేదురు లక్ష్మణ్, వెంగళ అశోక్, ఉపాధ్యక్షులు శ్రీరాముల వెంకటేశం, కార్యదర్శి బైరగోని రమేష్, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, నాయకులు వెంగళ లక్ష్మీ నరసయ్య, కంసాల మల్లేశం, మల్యాల నాగరాజ్, వార్డు అధ్యక్షులు ఆడపు ప్రసాద్, కొమ్ము త్యాగరాజు, పట్టణ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుదాం.. చవితి ప్రత్యేకతను చాటుదాం!!

### గిరి ప్రసాద్ సోముల... జర్నలిస్ట్

మన పండుగలకు ప్రకృతికి విడదీయరాని సంబంధం ఉంటుంది. ప్రతి పండుగ ప్రకృతి లో నుండి ప్రకృతి లోకి అన్నట్లుగా ఉంటాయి. వినాయక చవితి ఉత్సవాలు సామాజిక బాధ్యత ను పర్యావరణ హితం ను చాటి చెప్పే ఉద్దేశ్యం తో ప్రారంభించబడినవి. అందుకే ప్రకృతి నీ పరిరక్షించుకుంటూ పండుగలను ఆస్వాదించాల్సి ఉంటుంది. ఒక రకం గా చెప్పాలంటే మట్టిని మనుషులంతా ఐక్యంగా పత్రితో పూజించి, మళ్లీ ప్రకృతిలో కలిపే పండుగే వినాయకచవితి. చెరువు, నదుల్లో ని మట్టిని తీసుకొచ్చి, వినాయకుడు విగ్రహాలు చేసుకొని, పొలాల్లో దొరికే రకరకాల మొక్కల పత్రి ఇంటికి తీసుకొచ్చి.. పందిరి వేస్తే పండుగ వచ్చినట్లే. ఇంటి ముంగిట కళ వచ్చి మామిడి తోరణాలు కట్టి, వీధిలో పిల్లలు, పెద్దలు, యువత అంతాకలిసి ఆ మట్టి వినాయకుడిని పూజిస్తారు. ఇలా చెట్టు నుంచి ఆకులు, పొలం నుంచి ధాన్యం, తోట నుంచి పూలు, నేల నుంచి మట్టి.. చుట్టూ ఉన్న ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసే పండుగ గా వినాయకచవితి కి ప్రసిద్ధి ! ప్రకృతి ప్రసాదించే దానిని తీసుకుని దాని విలువను గుర్తించడం... చివరికి తిరిగి ప్రకృతి లోనే కలపడం అనేది చవితి సాంప్రదాయం అని పెద్దలు చెపుతారు. చవితి పండుగ కు వ్యవసాయం కు కూడా మంచి సంబంధం ఉంది. వినాయకుడిని చేసుకున్న మట్టి తిరిగి పొలంలో చేరితే నేల సారవంతమై పంటకు మేలు జరుగుతుందని రైతులు నమ్ముతారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు భారతీయ సంస్కృతిలో అత్యంత వైభవోపేతమైనవి. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ సమాజంలో ఐక్యతను, దేశభక్తిని పెంపొందించడానికి ఈ ఉత్సవాలను బహిరంగ వేదికలుగా మార్చారు. అయితే, మారుతున్న కాలంతో పాటు పండుగ నిర్వహణ తీరులో కూడా అనేక మార్పులు వచ్చాయి. ఉత్సవాలకు సాంకేతిక హంగులు తోడయ్యాయి. సాంప్రదాయ పద్ధతుల స్థానం లో ఆధునిక సొగసుల ది పై చేయి అవుతుంది. భక్తి కన్నా కీర్తి, సాధారణం కన్నా హైటెక్ ఆర్భాటాలు, కలిసి మెలిసి అనే కన్నా ఒకరి పై ఇంకొకరు గొప్ప అనే భావన వినాయక ఉత్సవాల్లో చోటు చేసుకోవటం బాధాకరం ! భక్తి కి సామాజిక బాధ్యతను జోడించినప్పుడే ఈ ఉత్సవాలకు సంపూర్ణ సార్థకత చేకూరుతుంది. ఈ నేపథ్యంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ లోని మంచి చెడులను అందరం విశ్లేషించుకోవాలి...! ప్రకృతి నీ కాపాడుకునేలా, మానవాళి సంబర పడేలా మండపాల నిర్వహణ ఉండాలి. ఇందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలను నిర్వాహకులు అందరూ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉత్సవాల వెనుక ఉన్న ఉదాత్తమైన మంచి నీ అర్థం చేసుకోవాలి ! ఉత్సవాల ద్వారా సామాజిక ఐక్యత సాధించబడాలి ! కులమతాల అంతరాలకు అతీతంగా వీధిలోని వారంతా ఒకే చోట చేరి పండుగ జరుపుకోవడం వల్ల సమాజంలో బంధాలు బలపడతాయి అనే భావన ఈ గణపతి వేడుకల్లో ప్రధానమైనది. పలు రకాల కళలు, ఆ సమూహం లో దాగి ఉండే ప్రతిభ కు వేదిక నవరాత్రుల్లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు అద్దంపడతాయి. పిల్లలు, యువత లోని సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికితీసేందుకు కూడా ఈ నవరాత్రి వేడుకలు దోహదపడతాయి ! సేవా కార్యక్రమాలు కూడా వీటి ద్వారా జరుగుతుండటం విశేషం ! అనేక ఉత్సవ కమిటీలు అన్నదానాలు, రక్తదాన శిబిరాలు, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి సామాజిక సేవలను నిర్వహించడం అభినందనీయం. ప్రస్తుతం ఇటువంటి అనేక విశిష్టతలు క్రమేణ కనుమరుగవుతున్నాయి అనే ఆవేదన వ్యక్తం అవుతున్నది.

నిర్వహణలో దొర్లుతున్న లోపాలు ను గుర్తించి వాటిని సరిదిద్దు కోవాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంటుంది. ముఖ్యం గా మట్టి విగ్రహాల వాడకం బాగా తగ్గిపోయింది ! పర్యావరణానికి ఇది ఎంతో ప్రమాదకర సంకేతం గా నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం వాడుతున్న ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో కూడిన భారీ విగ్రహాల వల్ల పర్యావరణ కాలుష్యం తీవ్రమవుతుందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలాశయాలు కలుషితమై, మూగజీవాల తో పాటు, మానవ మనుగడ కూడా ప్రమాదంలో పడుతున్నాయని వారు హెచ్చరిస్తున్నారు. దీనిని మించి శబ్ద కాలుష్యం (సౌండ్ పొల్యూషన్) కూడా పెను ప్రమాదం గా మారింది. అర్ధరాత్రి వరకు మితిమీరిన శబ్దంతో మోగే డీజేలు, మైకుల శబ్దాలు వల్ల వృద్ధులు, రోగులు, గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కలుగుతోంది. భక్తి తో చేయాల్సిన ఉత్సవాల ను కొందరు తమ వ్యక్తిగత ప్రతిష్ఠ గా భావిస్తున్నారు. మిగతావారికంటే తమ విగ్రహం పెద్దది గా ఉండాలని, తమ పందిరి గొప్ప గా కనపడాలని భావిస్తున్నారు. ఇందుకోసం సినిమా సెట్టింగ్ లను తలపించేలా భారీ హంగులతో మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. అత్యధిక ఓల్టేజీలతో కూడిన విద్యుత్ దీపాలు పెడుతున్నారు. తొమ్మిది రోజుల వేడుకకు లక్షల్లో వెచ్చిస్తున్నారు. ఇవన్నీ ఉత్సవాల స్ఫూర్తి నీ ఎంతోకొంత నీరుగారుస్తున్నాయనే చర్చ వినబడుతోంది. నిర్వహణ కు ఆర్థిక భారం తడిసి మోపెడు అవుతుండటం తో అక్కడక్కడ బలవంతపు చందాలు కు, ఆర్థిక వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. పండుగ పేరిట వ్యాపారస్తు లను, సామాన్యులను చందాల కోసం బలవంతం చేయడం భక్తి భావన కే విరుద్ధం అని చెపుతున్నారు. భారీ హంగులతో జరిగే వేడుకల్లో ఆయా ఆర్థిక స్థాయి ఉన్న వ్యక్తులకే చోటు ఉంటుందని, సామాన్యులు వెళ్లాలంటే వెనకాడే పరిస్థితి నెలకొంటున్నది.

పండుగ విశిష్టత హంగులు, ఆర్భాటాల లో లేదు అని. భావించాల్సిందిగా పెద్దలు సూచిస్తున్నారు. అది మన అంతరంగ శుద్ధి లో, పర్యావరణ పరిరక్షణలో ఉంటుందని చెపుతున్నారు. విగ్రహాల పరిమాణం కంటే భక్తి ప్రాధాన్యం పెరగాలి. మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం, పరిమిత శబ్దంతో పూజలు నిర్వహించడం, పండగ నిధులను సామాజిక సేవా కార్యక్రమాలకు ఉపయోగించడం వంటి అంశాలు ప్రధానం కావాలని అందరూ కోరుతున్నారు. పండుగ ఆనందం ప్రకృతికి, ఇతరులకు హాని కలిగించనప్పుడే ఆ విఘ్నేశ్వరుని అను గ్రహం భక్తులకు లభిస్తుందని గ్రహించాలి ! మట్టి మన మూలం. ప్రకృతి మన ఆధారం. మనమంతా వాటిని ఉపయోగించుకుంటూ జీవనం సాగించాలి. అదే ఈ వినాయకచవితి పండుగ మానవాళికి ఇచ్చే సందేశం ! ఈ సందేశాన్ని స్వీకరిస్తూ....గౌరవిస్తూ.... వినాయకుడి వేడుకలు జరుపుకుందాం !!



## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### గ్రామ గ్రామాన ఉత్సవాలు జరుపుకోవాలి

### ప్రెస్ మీట్ లో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)సెప్టెంబర్ 13: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. ఆదివారం బైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వాతంత్రం వచ్చిన సంవత్సరం తర్వాతనిజాం పాలన నుండి విముక్తి లభించిందని,, ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహించకపోవడం సరియైనది కాదన్నారు. సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాల్లో ఉత్సవాలు నిర్వహించాలని, సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్మరించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ విమోచనం పట్ల చిత్త శుద్ధిలేదన్నారు. 17వ తేదీన బిజెపి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన జాతీయ జెండాలు ఎగరవేస్తామన్నారు. మహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలు విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గం మెప్పుకోసం అధికారికంగా చేపట్టకపోవడం శోచనీయమన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నా రెడ్డి, సీనియర్ నాయకులు సాంవ్లీ రమేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, బైంసా మండల బిజెపి అధ్యక్షురాలు దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి తదితరులున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 16న జిల్లా కేంద్రాల్లో సామూహిక నిరసన దీక్షలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 13: నిర్మల్: తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీ సమావేశం ఈరోజు టీఎన్జీవో భవన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బొమ్మెన సురేష్, సీఐటీయూ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడం పాలకుల బాధ్యత అని, తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్కు వస్తున్న ఆశా వర్కర్లను అంగన్వాడి అర్ధరాత్రి సమయంలో కూడా బస్సుల నుంచి దింపివేస్తూ అరెస్టులు చేయడం దుర్మార్గమని విమర్శించారు. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో రెండు సంఘాలు ఇచ్చిన చలో హైదరాబాద్ పిలుపులను భగ్నం చేసేందుకు రేవంత్రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక నిర్బంధ చర్యలకు పాల్పడిందన్నారు. నాయకులను ముందురోజు రాత్రే గృహ నిర్బంధాలు అరెస్టులు చేయడంతో పాటు సీఐటీయూ రాష్ట్ర నాయకులను సైతం తెల్లవారుజాము నుంచే పోలీసులు వెంటాడారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నించే గొంతులను అణచివేయడమే జరుగుతోందని విమర్శించారు. సెప్టెంబర్ 16న సామూహిక నిరాహార దీక్షలు ఆర్డీవో కార్యాలయం ముందు ఉంటుంది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పి గంగామణి ఆశ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి సుజాత ఉపాధ్యక్షులు చంద్రకళ,సుగుణ, సహకరించిలా రామలక్ష్మి, భాగ్య,మంజుల కోశాధికారి లక్ష్మి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు క్లైమెంట్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



మక్తల్ సెప్టెంబర్ 13 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో నేడు పర్యావరణ పరిరక్షణలో భాగంగా 450 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి వాకిటి మానస హనుమంతు గారు, ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన సాంప్రదాయ వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని, గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, రహీమ్ పటేల్, శ్రీవిద్యనీలగౌడ్,సరిత గోవింద్ రావు,చెన్నమ్మ నీలప్ప, జుట్ల అనిత, సత్యమ్మ ఖ్రా నర్సింహా,మంజుర్ ఇలాహి,శంకర్, కోఆప్షన్ మెంబర్ లక్ష్మన్,హుసామోద్దీన్, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 19న మెగా జాబ్ మేళా

కోదాడ, సెప్టెంబర్ 13(వాయిస్ టుడే ప్రతినిధి): ఈ నెల 19న కోదాడలోని కేకేఆర్రెడ్డి పాఠశాలలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ మేళా ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆదివారం ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్షా సమావేశంలో మాట్లాడారు. పదో తరగతి పాస్ అయిన వారి నుంచి ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్ మరియు ఇతర ఉన్నత చదువులు పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఈ జాబ్ మేళాకు అర్హులే అని స్పష్టం చేశారు. దాదాపు 250కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని kodadmegajobmela.com వెబ్సైట్లోకి వెళ్లి నేరుగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత ప్రతి అభ్యర్థికి ప్రత్యేక క్యూఆర్ కోడ్తో కూడిన అక్నాలెడ్జ్మెంట్ వస్తుందని, ఒక్కో అభ్యర్థి గరిష్టంగా 5 కంపెనీల ఇంటర్వ్యూలకు ఎంపిక చేసుకునే అవకాశం ఉందని వివరించారు. జాబ్ మేళా రోజున అభ్యర్థులు తమతో పాటు జనరేట్ అయిన అక్నాలెడ్జ్మెంట్ ప్రింటౌట్తో సహా 5 సెట్ల బయోడేటా ప్రతిని తప్పనిసరిగా తీసుకురావాలని, 19వ తేదీ ఉదయం 8:00 గంటల నుంచే ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుందని, గ్రామ స్థాయిలో ప్రచారం కోసం టామ్ టామ్ వేయించాలని, సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ పరిధిలోని జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలతో మాట్లాడి విద్యార్థులు అధిక సంఖ్యలో నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎస్పీ నరసింహ, జిల్లా అధికారులు ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు తాసిల్దారులు, కంపెనీ సంబంధించిన కంపెనీ సీఈఓ, ఎండి లు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతు కుటుంబానికి కరీంనగర్ డైరీ ఆర్థిక భరోసా



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-13 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం ఐతరాజపల్లి గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుడు, తోటి రైతు ఈర్ల శంకరయ్య మృతిచెందడంతో పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా కరీంనగర్ డైరీ తరపున ఉత్పత్తిదారుడి గుర్తింపు కార్డు కలిగి ఉన్నందున, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పాల ఉత్పత్తిదారుల సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, రైతులు, పాల ఉత్పత్తిదారుల కుటుంబాలకు కరీంనగర్ డైరీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సంస్థలో సభ్యత్వం కలిగి ఉన్న ఉత్పత్తిదారుడు మృతిచెందిన సందర్భంలో వారి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం ద్వారా సంస్థ తమ బాధ్యతను నిర్వర్తిస్తోందన్నారు. ఈర్ల శంకరయ్య కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమేష్, ఉపసర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షుడు కల్వల సంపత్, కార్యదర్శి తిప్పారపు అనిల్, సూపర్వైజర్ దుర్గ ప్రసాద్, గాదాసు నర్సయ్య, తొంటి సదయ్య, ఈర్ల మల్లయ్య, ఈర్ల సంపత్ తదితర పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు..

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**